Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 206 | హైదరాబాద్ | శుక్రవారం 19 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## యుద్ధానికి ముగింపు

శాంతి ఒప్పందంపై అమెరికా-ఇరాన్ సంతకాలు

స్వయంగా ధ్రువీకరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

కాల్పుల విరమణ 60 రోజుల పొడిగింపు

అన్ని వైపులా సైనిక చర్యల నిలిపివేత

త్వరలో హోర్ముజ్ జలసంధి ఓపెన్!

చారిత్రక ఒప్పందంపై ప్రపంచ దేశాల హర్షం

ప్యారిస్, జూన్ 18: పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిన యుద్ధానికి ఎట్టకేలకు ఎండ్ కార్డ్ పడింది. సైనిక ఉద్రిక్తతలకు తెరదించుతూ కుదిరిన చారిత్రాత్మక శాంతి ఒప్పం దంపై అమెరికా-ఇరాన్ దేశాలు సంతకాలు చేశాయి. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి ఫ్రాన్స్‌లోని వర్సైల్స్ ప్యాలెస్‌లో అమెరికా

- మిగతా 2వ పేజీలో



ప్రతి గింజా కాదు..

# కోటా మేరకే!

## పంటల కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

కేంద్ర ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తోంది

కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకే ఈ నిర్ణయం

కేబినెట్ తర్వాత ఉత్తమ్, తుమ్మల, సీతక్క వెల్లడి

ఈ ఏడాది ఏడు రకాల సన్నాలకు మాత్రమే బోనస్

ఎల్‌నినో ప్రభావం తీవ్రం.. విత్తనాలు వేయొద్దు

21న నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఉచిత బస్సు

ఇకపై పేపర్‌లెస్ డిజిటల్ మంత్రివర్గ సమావేశాలు

హైదరాబాద్: ఇకపై కేంద్ర ప్రభుత్వం నిర్దేశించే కోటా మేరకే రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి పంట ఉత్పత్తులను కొనుగోలు చేయనుంది. ఏటా కేంద్రం ఖరారు చేసే కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)తో నిర్దేశిత కోటా మేరకే కొనుగోళ్లు జరపాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. గురువారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన అనధికార మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, సీతక్కతో కలిసి విలేకరుల సమావేశంలో

- మిగతా 2వ పేజీలో



ధాన్యం కొనుగోళ్ల నుంచి

## ప్రభుత్వం తప్పుకుంటోంది

కేంద్ర కోటాల పేరుతో రైతులను మార్కెట్‌కు వదిలేస్తున్నారు

పెండింగ్ రైతుభరోసా బకాయిలు వెంటనే చెల్లించాలి: హరీశ్‌రావు

హైదరాబాద్: పంట బోనస్‌కు కోతలు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ధాన్యం కొనుగోళ్ల బాధ్యత నుంచి కూడా తప్పుకోవాలని చూస్తోందని బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. డిజిటల్ కేబినెట్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాలు రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసేలా ఉన్నాయని మండిపడ్డారు. ఇకపై కేంద్రం నిర్దేశించిన కోటాకు లోబడి మాత్రమే ధాన్యం కొనుగోళ్లు చేస్తామని చెప్పడం అంటే రాష్ట్ర ప్రభుత్వం వద్ద కొనుగోళ్ల నుంచి చేతులెత్తేసినట్టేనని పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనకపోతే వారు ఏం చేయాలన్న ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని హరీశ్‌రావు

- మిగతా 2వ పేజీలో



## టెలిగ్రామ్.. నేరగాళ్ల అడ్డా

యాప్ కొత్త డార్క్ వెబ్‌తో చట్టవ్యతిరేక కార్యకలాపాలు

యథేచ్ఛగా సైబర్ క్రిమినల్స్, డ్రగ్స్ ముఠాల దుర్వినియోగం

డార్క్ వెబ్ లింక్‌ల వల్ల నేరగాళ్లనూ పట్టుకోవడం అసాధ్యం

గ్రూపులు, చాన్నెళ్లతో హ్యాకింగ్, పైరసీ, డేటా చోరీ

టెలిగ్రామ్‌పై ఎన్‌సీసీఆర్ పోర్టల్‌కు ఫిర్యాదల వెల్లువ

ఢిల్లీ హైకోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్రం

న్యూఢిల్లీ, జూన్ 18: సైబర్ నేరాలు, ఆర్థిక మోసాల నుంచి ఉగ్రవాదం, లీకైన పరీక్ష పత్రా ల వ్యాప్తి వరకు పలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు టెలిగ్రామ్ మెసేజింగ్ యాప్ కేంద్రబిం దువుగా ఉంటుందని కేంద్రం సంచలన ఆరోపణలు చేసింది. ఈ యాప్‌ను సైబర్ క్రిమిన ల్స్, డ్రగ్స్, దోపిడీ ముఠాలు, ఉగ్రవాదులు తమ సామ్రాజ్యానికి యథేచ్ఛగా ఉపయోగిస్తున్నారని

- మిగతా 2వ పేజీలో

## కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్‌రావు భేటీ

ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో

### సమావేశం

పార్టీ బలోపేతం, జీహెచ్‌ఎంసీ ఎన్నికల వ్యూహాలపై చర్చ

ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని అధినేత దిశానిర్దేశం

హైదరాబాద్, జూన్ 18: బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్ర కేసీఆర్‌తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు గురువారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్ కార్యాచర ణ, సంస్థాగత బలోపేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్టు సమాచారం. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత వేగవంతం చేయడం, పార్టీ శ్రేణులకు

- మిగతా 2వ పేజీలో



# కబ్జా దారుల కోరలు పీకేందుకే హైడ్రా

## గుర్రంగూడ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఎన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్‌సిటీ నిర్మాణం

కాలుష్య రహిత నగరాన్ని ప్రజలకు అందివ్వడమే లక్ష్యం

వనమహోత్సవం- 2026 ప్రారంభించిన సీఎం



రంగారెడ్డి జిల్లా: 'కొంతమంది చేసిన కబ్జాలతో వేలాది మంది మునిగిపోతున్నారు. జీవితాంతం కష్టపడి సంపాదించిన సొమ్ము వరదలో కొట్టుకుపోతోంది. చెరు వులు, కుంటలను మనుషులు ఆక్రమిస్తే.. నీళ్లు మనుషులు నివాసం ఉండే కాలనీలను ఆక్రమిస్తున్నాయి. కబ్జాదారుల కోరలు పీకేందుకే హైడ్రాను తెచ్చాం. ఇది వారి వీపును సున్నం సున్నం చేస్తుంది. కబ్జాదారులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అయితే కొంతమంది దీన్ని ఓ భూతంలా చూపిస్తున్నారు. అది ఏనాడైనా ప్రైవేటు ఆస్తుల జోలికి వచ్చిందా? చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల్లో వెలిసిన ఆక్రమణలను మాత్రమే కూల్చివేసింది. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా గండిపేట నుంచి గౌరెల్లి వరకు మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం. భారత్ ఫ్యూచర్‌సిటీ నిర్మించి తీరుతాం..'

- మిగతా 2వ పేజీలో



మైనార్టీల సంక్షేమానికి

## ప్రభుత్వం కట్టుబడి ఉంది

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్: రాష్ట్రంలోని మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకోసం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించామని, వాటితో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన అమలు చేస్తున్నామన్నారు. గురువారం సచివాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ పనుల పురోగతిపై ఆ శాఖ మంత్రి అజహ రుద్దీన్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ మైనార్టీ సంస్థల చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉర్దూ అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ సంస్కృతిని ప్రతిబింబించేలా భారీ స్థాయిలో 'ముషాయిరా' కార్యక్రమాలు నిర్వహించాలని

- మిగతా 2వ పేజీలో

## కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్‌రావు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

శిక్షణా తరగతులు నిర్వహించడం, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేయడం వంటి అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తున్నది. పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్టం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడంతోపాటు ప్రజా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేసే అంశంపైనా సమావేశంలో చర్చ జరిగినట్టు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజ కీయంగా దూకుడు పెంచుతూ, పార్టీ క్యాడర్ ను మళ్లీ చైతన్యపరిచే దిశగా రాబోయే రోజు ల్లో కార్యాచరణ చేపట్టాలని కేసీఆర్ సూచించినట్టు తెలుస్తున్నది. ఇటీవలి కాలంలో పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్న నేపథ్యం లో జరిగిన ఈ సమావేశం బీఆర్ఎస్‌లో ప్రాధాన్యం సంతరించుకున్నది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ ఎన్నికలు, పార్టీ పునర్వ్యవస్థీకరణ, క్షేత్రస్థాయి బలోపేతం వంటి అంశాలపై తీసుకోనున్న నిర్ణయాలు రాబోయే రోజుల్లో పార్టీ రాజకీయ వ్యూహాన్ని నిర్దేశించే అవకాశం ఉందని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.

## దాన్యం కొనుగోళ్ల నుంచి ప్రభుత్వం తప్పుకుంటోంది

(మొదటి పేజీ తరువాయి)

గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పంట బోనస్ విషయంలో కూడా ప్రభుత్వం రైతులపై కొత్త షరతులు విధిస్తోందని హరీశ్‌రావు మండిపడ్డారు. కేవలం ఏడు రకాల సన్న ధాన్యాలకు మాత్రమే బోనస్ వర్తింపజేయడం ద్వారా సాగుపై ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు ధాన్యం కొనుగోళ్లకు పరిమితులు విధించడం రైతులను మార్కెట్ దయాదాక్షిణ్యాలపై వదిలేయడమేనన్నారు. కేసీఆర్ రైతన్నను రాజుగా నిలబెట్టారని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం రైతును ఆర్థికంగా దెబ్బతీసే విధానాలు అవలంబిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో నీటి నిర్వహణ విషయంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు విమర్శించారు. ప్రాజెక్టుల్లో నీటి కొరత ఉందని చెబుతూనే ఆంధ్రప్రదేశ్‌కు 10 టీఎంసీల నీటిని ఎందుకు వదిలారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుభరోసా చెల్లింపుల విషయంలో బహిరంగ సభలు నిర్వహించడం హాస్యాస్పదమని, గతంలో పెండింగ్‌లో ఉన్న మూడు విడతలతోపాటు ఈ వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతుభరోసా నిధులు కలిపి మొత్తం రూ.16,545 కోట్లను ఈ నెల 30న మధిర వేదికగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే ప్రధాన కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆధునిక సదుపాయాలతో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, ఇప్పటికే 20 పాఠశాలలు పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, మరో 17 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. మైనార్టీ యువత స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు 'రాజీవ్ యువ వికాసం' పథకం ద్వారా పెద్దఎత్తున ఆర్థిక సహాయం అందించనున్నట్లు చెప్పారు. అలాగే క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా రూ.50 కోట్లను కేటాయించి, యువతకు ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సాహకాలు అందించనున్నట్లు వెల్లడించారు. మొహరం వేడుకల సందర్భంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి హాజరుకా వాలని మంత్రి అజహ రుద్దీన్ కోరగా భట్టి సాను కూలంగా స్పందించారు.

### మహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలించిన భట్టి

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్‌ను గురువారం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందర్శించారు. అక్కడ ఉద్యోగులకు కల్పించిన వివిధ రకాల మౌలిక సదుపాయాలను పరిశీలించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్వావలంబన, ఉద్యోగులకు నాణ్యమైన భోజనం అందజేయడమే లక్ష్యంగా ఈ క్యాంటీన్లను ప్రభు త్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధప్రసాద్, టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్ పాటిల్, డైరెక్టర్లు చక్రపాణి, శివాజీ, నరసింహ ఉన్నారు.

## యుద్ధానికి ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ డిజిటల్ విధానంలో సంతకాలు పూర్తి చేశారు. జీ-7దేశాల అధినేతలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మా న్యుయేల్ మాక్రాన్ ఇచ్చిన విందు అనంత రం.. ట్రంప్ ఈ ఒప్పందాన్ని స్వయంగా ధ్రువీకరిస్తూ 'సంతకం పూర్తయింది' అని ప్రకటిం చారు. గత ఆదివారమే అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘేర్ ఖాలిబాఫ్ వర్చువల్ విధానంలో ప్రాథమికంగా సంతకాలు చేయగా.. తాజాగా దేశాధినేతల తుది ఆమోదం లభించింది. మొత్తం 14 కీలక అంశాల ఆధారంగా ఈ శాంతి ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ డీల్ ప్రకారం.. ప్రస్తుతం అమలులో ఉన్న కాల్పుల విరమణను మరో 60 రోజుల పాటు పొడిగించనున్నారు. లెబనాన్‌తో సహా అన్ని రంగాల్లో సైనిక చర్యలను ముగించడానికి ఇరు దేశాలు అంగీకరించాయి. ఇరుదేశాల ఘర్షణల వల్ల మూతపడిన హోర్ముజ్ జలసంధిని ఎలాంటి టోల్ ట్యాక్స్ లేకుండా తక్షణమే పునరుద్ధరించడానికి ఇరాన్ అంగీకరించింది.

### ఆంక్షల సడలింపు

శాంతి ఒప్పందం ప్రకారం.. ఇరాన్‌పై ఉన్న ఆంక్షలను సడలించి ఆర్థిక ఉపశమనం కలిగించడానికి మార్గం సుగమమైంది. ఇరాన్ చము రు, ఇంధన ఎగుమతులకు అడ్డంకులు తొలగిపోనున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా, ఇరాన్ తన వద్ద ఉన్న యురేనియం నిల్వలను తగ్గించుకోవడంతో పాటు ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాలను తయారు చేయ బోమని, కొనుగోలు చేయబోమని ఈ ఒప్పందంలో హామీ ఇచ్చింది. కొన్ని నెలలుగా అమె రికా నావికా దళం విధించిన దిగ్బంధనం కారణంగా తీవ్ర ఆర్థిక నష్టాల్లో మునిగిపోయిన ఇరాన్‌ను శాంతిమార్గంలోకి తీసుకురావడానికి పాకిస్థాన్, ఖతార్ దేశాలు ఈ చారిత్రక పరిణామానికి మధ్యవర్తిత్వం వహించాయి. ఈ మేరకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ ఈ 'ఇస్లామాబాద్ అవగాహన ఒప్పందం' తక్షణమే అమలులోకి వచ్చిందని సామాజిక మాధ్యమాల్లో 'ఎక్స్'ద్వారా ప్రకటించారు. ఇదరు దేశాల అధ్యక్షుల సంతకాలతో పాటు, మధ్యవర్తిగా తాను కూడా ఈ ఒప్పందాన్ని అమోదించినట్లు ఆయన పేర్కొన్నారు.

### ఒప్పందం ఉల్లంఘిస్తే చర్యలు

ఇరాన్ సర్వోన్నత నేత మొజ్తాబా ఖమేనీ మార్గదర్శకత్వంలో తమ జాతీయ ప్రయోజనాలకు భంగం కలగకుండా ఈ డీల్ కుదు ర్చుకున్నామని ఇరాన్ మీడియా పేర్కొంది. కాగా ఈ 60 రోజుల ఒప్పంద నిబంధనలను ఇరాన్ ఉల్లంఘిస్తే తిరిగి సైనిక చర్యలు ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. యద్ధం ముగి యడంపై ఐక్యరాజ్య సమితితో సహా భారత్, ఇతర దేశాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మైలురాయిని పురస్కరించుకుని శుక్రవారం స్విట్జర్లాండ్‌లో అధికారిక సంతకాల వేడుక జరగనుంది. ఇదిలా ఉండగా ఒప్పందం కుదిరిన నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. తాను అధ్యక్షుడిగా తీసుకున్న నిర్ణయాలు ఇజ్రాయెల్‌కు ఎన్నో ప్రయోజనా లు చేకూర్చాయని వెల్లడించారు. మరోవైపు.. లెబనాన్ నుంచి తమ దళాలను ఉపసంహరించుకునేదే లేదని నెతన్యాహూ స్పష్టం చేశారు. తాను ప్రధానిగా ఉన్నంతవరకు ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదని ఆయన ప్రకటించడం గమనార్హం.

# ప్రతి గింజా కాదు.. కోటా మేరకే!

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా.. రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విషయం విలేకరులు ప్రస్తావించగా.. పంట ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉండదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు బదులిచ్చారు. మిర్చి, పత్తి, ఇతర పంటల ఎగుమతి కేంద్రం వల్లే సాధ్యమని స్పష్టం చేశారు. ఇందుకోసమే గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎఫ్‌సీఐ, సీసీఐ, నాఫెడ్ సంస్థలను నెలకొల్పిందని గుర్తు చేశారు. పంటల కొనుగోలు బాధ్యతల నుంచి తప్పుకోవడానికి కేంద్రం ప్రయత్నిస్తుండడంతో ఒత్తిడి పెంచడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో పండించే అన్ని రకాల పంటలను ఎంఎస్‌పీతో పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

### వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి..

ఎల్‌నినో ప్రభావం తీవ్రమవుతోందని, ప్రధానంగా తెలంగాణ, ఏపీపైనే అధిక ప్రభావం ఉండబోతోందంటూ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని తుమ్మల చెప్పారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని, కాబట్టి మొదటి వర్షం పడగానే తొందరపాటుతో విత్తనాలు నాటవద్దని రైతులకు సూచించారు. కనీసం 7 సెం.మీ.ల వర్షం కురిస్తేనే విత్తనాలు మొలకెత్తేందుకు సరిపడ తేమ లభిస్తుందని చెప్పారు. మండల వ్యవసాయ అధికారులు చేసే సూచనలను రైతులు పాటించాలని కోరారు.

### 83% రైతులు ఈ 7 రకాలే పండిస్తున్నారు..

సన్న ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న బోనస్‌ను ఈ ఏడాది ఏడు రకాల సన్నాలకు మాత్రమే ఇవ్వాలని మంత్రుల సమావేశం నిర్ణయించింది. బీపీటీ--5204, ఆర్ఎన్ఆర్--15048,హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం--1638, డబ్ల్యూజీఎల్--44, కేఎన్ఎం--7715.. ఈ ఏడు రకాల సన్నాలకు మాత్రమే బోనస్ వర్తిస్తుంది. రాష్ట్రంలో సన్నాలు పండించే 83 శాతం రైతులు ఈ రకాలనే పండిస్తున్నారని తుమ్మల చెప్పారు. మార్కెట్ డిమాండ్, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. వీటిని పండిస్తే ప్రభుత్వం కొనుగోలు చేయకపోయినా రైతులు మార్కెట్లో విక్రయించుకోవచ్చని అన్నారు.

### రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

గతంలో ఎన్నడూ లేని విధంగా యాసంగిలో రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో ఇప్పటికే దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే కేంద్రం మన రాష్ట్రం నుంచి తక్కువ ధాన్యాన్ని సేకరించటంపై కేబినెట్ ఆందోళన వ్యక్తం చేసిందని చెప్పారు. ఖమ్మం జిల్లా మధిరలో ఈ నెల 30న భారీ స్థాయిలో రైతు సమ్మేళనం సభ ఏర్పాటు చేసి ఆ వేదిక నుంచి వానాకాలం పంటల సాగుకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు.

### యూరియా కోసం త్వరలో మరోసారి ఢిల్లీకి..

వానాకాలం సీజన్‌కు రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాల్సిందిగా కేంద్రానికి మళ్లీ విజ్ఞప్తి చేయాలని నిర్ణయించినట్టు ఉత్తమ్ తెలిపారు. ఇందుకోసం త్వరలో ఇతర మంత్రులతో కలిసి ఢిల్లీ వెళతామని తుమ్మల చెప్పారు. గత ఏప్రిల్, మే నెలల్లో 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించి, లక్ష మెట్రిక్ టన్నులు కూడా విడుదల చేయలేదని విమర్శించారు. రామగుండం ఫ్యాక్టరీలో ఉత్పత్తి అవుతున్న ఎరువులను మధ్యప్రదేశ్, బిహార్‌కు తరలిస్తున్నారని, ఇకపై అధ్యధిక కోటాను రాష్ట్రానికే కేటాయించాలని డిమాండ్ చేశారు.

### మెట్రో-2కు సహకరించాలి..

'మెట్రో రైలు రెండో దశ విస్తరణకు అవసరమైన అనుమతులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి మంత్రివర్గం విజ్ఞప్తి చేస్తోంది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి ఒప్పందం ప్రకారం రావాల్సిన రుణాన్ని వెంటనే మంజూరు చేయించాలని కోరుతున్నాం. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలందరూ మెట్రో విస్తరణకు సహకరించాలి..' అని ఉత్తమ్ కోరారు. ఈ నెల 21న రాష్ట్రంలోని 2,008 పరీక్ష కేంద్రాల్లో జరగనున్న నీట్ పరీక్షకు 2.95 లక్షల మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఈ విద్యార్థులందరికి (హాల్ టికెట్లు చూపాలి) ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని నిర్ణయించినట్టు మంత్రి తెలిపారు.

### వీబీజీ రామ్ జీ వద్దు..పాత నరేగా కావాలి

పాత ఉపాధి హామీ చట్టం యథాతథంగా కొనసాగించాలని కేంద్రానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) పేరు మార్చిన కేంద్రం.. కొత్తగా తెచ్చిన వీబీజీ రామ్ జీ పథకాన్ని రాష్ట్రంలో జూలై 1 నుంచి అమల్లోకి తీసుకువచ్చేందుకు నోటిఫికేషన్ జారీ చేయాలంటూ ఒత్తిడి చేస్తోందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా (60:40 నిష్పత్తి) నిధులతో కేంద్రం ఈ పథకాన్ని అమలు చేయనుందని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై పడే ఒత్తిడిపై అధ్యయనం కోసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో తనతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామితో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు.

### ఇక డిజిటల్ కేబినెట్ భేటీలు..

రాష్ట్ర మంత్రివర్గ సమావేశాలను పేపర్ లెస్‌గా నిర్వహించే పద్ధతికి గురువారం నాటి సమావేశంతో రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. భవిష్యత్తులో డిజిటల్ కేబినెట్ భేటీలే నిర్వహిస్తారు. ఇందుకోసం గురువారం ఐటీ విభాగం తరపున మంత్రి శ్రీధర్‌బాబు.. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మంత్రులందరికీ స్పెషల్ ట్యాబ్‌లు అందజేశారు. ఇకపై ఈ-- బుక్ ద్వారానే కేబినెట్ సమావేశం ఎజెండా, నోట్స్ అన్నీ మంత్రులకు అందుబాటులో ఉంచుతారు.

# కబ్జా దారుల కోరలు పీకేందుకే హైడ్రా

(మొదటి పేజీ తరువాయి)

అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం గుర్రంగూడలోని అర్బన్ ఫారెస్ట్‌లో వనమహోత్సవం-- 2026 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి 'నాగలింగం' మొక్కను నాటారు. రోబోటిక్ ఎలిఫెంట్‌ను ఆవిష్కరించారు. రూ.17.82 కోట్ల అంచనాతో 102 ఎకరాల్లో చేపట్టబోయే ఎకో అర్బన్ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.17.66 కోట్ల అంచనా వ్యయంతో పలుజిల్లాల్లో చేపట్టే అర్బన్ పార్కులు, ఎకో పార్కులు, వన్యప్రాణి సంరక్షణ, జూ ఆధునీకరణ, నివాస భవనాలు, పర్యావరణ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

### ఆ నగరాలను దృష్టిలో ఉంచుకునే..

'హైడ్రా వనస్థలిపురంలోని దేవుడి భూములు సహా కబ్జాలో ఉన్న అనేక ప్రభుత్వ స్థలాలకు ఇప్పటికే విముక్తి కల్పించింది. చెరువులు, కుంటలు, నాలాలను పునరుద్ధరించింది. ముంపు ప్రాంతాల నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తోంది. రాష్ట్రపతి, ప్రధాని, ప్రధాన న్యాయమూర్తి, అనేక మంది కోటీశ్వరులు నివసించే దేశ రాజధాని ఢిల్లీ నాటి పాలకుల నిర్లక్ష్యం వల్ల నేడు విష వలయంలో చిక్కుకుపోయింది. అక్కడి గాలి, నీరు విషమైంది. రోడ్లు, పాఠశాలలు బంద్ చేయాల్సిన దుస్థితి తలెత్తింది. ముంబైలో వర్షం వస్తే 24 గంటలు బయటికి వెళ్లలేని పరిస్థితి. బెంగళూరులో ఎప్పుడు ఏమౌతుందో తెలియని దుస్థితి. అక్కడి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మన నగరాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించాం. విశ్వ నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నాం. కాలుష్య రహిత నగరాన్ని ప్రజలకు అందివ్వడమే లక్ష్యం. జూబ్లీహిల్స్‌లోని కాసు బ్రహ్మానందరెడ్డి పార్కు తరహాలో 424 ఎకరాల విస్తీర్ణంలోని గుర్రంగూడ అర్బన్ పార్కును అభివృద్ధి చేస్తాం.

### ఫ్యూచర్‌లేని వాళ్లు అడ్డుకుంటామంటున్నారు..

ఆనాడు ఒక్క సిరీస్ ఫ్యాక్టరీతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాలన్నీ కలుషితమయ్యాయి. అనేక మంది బతుకులు ఆగమయ్యాయి. ఆ కంపెనీ మూసివేత తర్వాతే ఇక్కడి భూములకు విలువ పెరిగింది. మూసీ కాలుష్యం వల్ల నల్లగొండజిల్లాలో పుట్టే పిల్లల కాళ్లు, చేతులు వంకరపోతు న్నాయి. సాయంత్రమైతే చాలు దోమలు దిల్‌సుఖ్‌నగర్ వాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. నల్లగొండ జిల్లా ప్రజలు విషంలోనే బతకాలా? మూసీ ప్రక్షాళన చేపట్టాలని, కాలుష్య రహిత అహ్లాదకరమైన నగరాన్ని ప్రజలకు అందించాలని 30వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తుంటే.. బీఆర్ఎస్ ఎన్జీటీ సహా ఇతర కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకుంటోంది. ఫ్యూచర్‌లేనివాళ్లు ఫ్యూచర్ సిటీని అడ్డుకుం టారా?' అని సీఎం మండిపడ్డారు. నువ్వెట్టా గెలుస్తావో చూస్తా అంటూ పరోక్షంగా హరీశ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

### ఇప్పటివరకు అవతలి వైపే అభివృద్ధి

'ఇప్పటివరకు అభివృద్ధి అంతా నగరానికి అవతలి వైపే జరిగింది. ఎల్బీనగర్‌లో మాత్రం జరగలేదు. సంతోష్ నగర్, సైదాబాద్ అభివృద్ధి బాట పట్టలేదు. పాతబస్తీ, చిన్న గ్రామాలను వదిలేశారు. నిధులు ఇవ్వలేదు. మన ఓట్లతో గెలిచి మరోవైపు అభివృద్ధి పనులు చేసేవారు. మేం కోహెడలో అంతర్జాతీయ స్థాయి పండ్లు, పూల మార్కెట్‌ను తీసుకొచ్చాం. తాజాగా ఎల్బీనగర్ వాసులకు మంచి పార్కు అందించబోతున్నాం. ఎల్బీనగర్ అంటే నాకు ప్రత్యేక అభిమానం. రాజకీయ కుట్రలో భాగంగా 2018 ఎన్నికల్లో కొడంగల్‌లో ఓడిపోయా. అంతా రేవంత్ రాజకీయ శకం ముగిసిందని అన్నారు. సరిగ్గా 4 నెలల తర్వాత కాంగ్రెస్ నన్ను మల్కాజిగిరి ఎంపీ గా బరిలోకి దించింది. 30 వేల మెజార్టీని ఎల్బీనగర్ ప్రజలు అందించారు. నన్ను గుండెల్లో పెట్టుకున్నారు. భుజాన మోశారు. మల్కాజిగిరి ఎంపీగా పార్లమెంట్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న నన్ను కాంగ్రెస్ పార్టీ గుర్తించింది. పీసీసీ అధ్యక్షుడిగా అవకాశం ఇచి?చంది. మూడేళ్లు గట్టిగా కొట్లాడి ప్రజాపాలనను తీసుకొచ్చుకున్నం..' అని సీఎం చెప్పారు.

### అభివృద్ధిని ఆపం: శ్రీధర్‌బాబు

'తాము ప్రైవేటు వ్యక్తులకు వ్యతిరేకంగా కోర్టుల్లో పోరాటం చేసి 16 ఎకరాలు కాపాడే ప్రయత్నం చేస్తే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకుని లేని చెట్లను, వన్యమృగాలను ఉన్నట్లు సృష్టించింది. హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ అభివృద్ధిని అడ్డుకుంది. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా కాసు బ్రహ్మానందరెడ్డి పార్కు చుట్టూ అండర్ గ్రౌండ్ టన్నెల్‌కు ప్రయత్నిస్తే అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా అభివృద్ధిని ఆపబోం..' అని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ప్రకృతి పరిరక్షణ ఓ సామాజిక బాధ్యతగా భావించి, పుడమి తల్లికి హరిత వందనం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నగరంలోని 42 నర్సరీల్లో నాలుగు కోట్ల మొక్కలు సిద్ధం చేశామని తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో రూ.16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అటవీ శాఖ అధికారి సువర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్, చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బీఎన్‌రెడ్డినగర్ ప్రాంతంలో ఉన్న జీవో 118 సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి ఎల్‌బీనగర్ పార్టీ ఇన్‌చార్జి మధుయాష్కీగౌడ్ వినతిపత్రం ఇచ్చారు.

# టెలిగ్రామ్.. నేరగాళ్ల అడ్డా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపింది. హ్యాకింగ్.. పైరసీ.. డేటా చోరీకి కేరాఫ్ అడ్రస్‌గా టెలిగ్రామ్ గ్రూపులు, చాన్నెళ్లు నిలుస్తున్నాయని, పిల్లల లైంగిక ఫొటోలు, వీడియోలూ చక్కర్లు కొడుతున్నాయని పేర్కొంది. టెలిగ్రామ్‌పై ఎన్‌సీ‌సీ ఆర్ పోర్టల్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని చెప్పింది. ఈ మేరకు గురువారం ఢిల్లీ హైకోర్టుకు కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. జూన్ 21న జరగనున్న నీట్-యూజీ పునఃపరీక్షకు ముందు యాప్‌ను తాత్కాలికంగా నిషే ధించాలన్నా కేంద్రం చర్యకు వ్యతిరేకంగా టెలిగ్రామ్ దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేయాలని కోరుతూ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న శాస్త్రవేత్త మయాంక్ దాఖలు చేసిన అఫిడవిట్‌లో విస్తుపోయే విషయాలు ఉన్నాయి. ఇండియన్ సైబ ర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) నివేదికను ఉటంకిస్తూ, సైబర్ నేరగాళ్లకు ఈ యాప్ ఒక ప్రాధాన్య వేదికగా మారిందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వీరు నకిలీ ఖాతాలు, రహ స్య గుర్తింపులు, ఛానెళ్లు, గ్రూపులను ఉపయోగించి ఆర్థిక మోసాలు, మాల్వేర్ పంపిణీ, డేటా ఉల్లంఘనలు, లీకైన పత్రాల వ్యాప్తి వం టి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆ అఫిడవిట్‌లో తెలిపారు. ప్రధానం గా టెలిగ్రామ్ గోప్యతా ఫీచర్ల కారణంగా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ నేరా లు, తీవ్రవాదం, ఉగ్రవాదం, బాలల లైంగిక దోపిడీ, సైబర్ స్కామ్‌లు, మోసాలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు టెలిగ్రామ్‌ను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. నీట్-యూజీ రీటెస్ట్‌కు ముందు టెలిగ్రామ్ యాక్సెస్‌ను పరిమితం చేయాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఆ యాప్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ తేజస్ కరియా నేతృత్వంలోని వెకేషన్ బెంచ్ విచారణ జరుపుతోం ది. పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో, వైద్య ప్రవేశాల కోసం మే 3న జరగాల్సిన నేషనల్ ఎలిజిబిలిటీ- కమ్ -ఎంట్రన్స్ టెస్ట్ (అండర్ గ్రాడ్యుయేట్), లేదా నీట్-యూజీని మే 12న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు ప్రస్తుతం సీబీఐ దర్యాప్తులో ఉంది. టెలిగ్రామ్ కొత్త డార్క్ వెబ్‌గా మారి, నేరగాళ్లకు వారధిగా మారుతోందని వెల్లడించింది. నేరగాళ్లు డీప్ వెబ్ లింకుల ద్వారా డార్క్ వెబ్ ఫోరమ్‌లకు అనుసంధానమయ్యే ఛానెళ్లలో లింకులను పోస్ట్ చేయడానికి టెలిగ్రామ్‌ను వేగంగా ఉపయోగించుకుంటున్నారు. దీనివల్ల అధికారులకు నేరగాళ్లను గుర్తించడం, వారిని ట్రాక్ చేయ డం, వారి నేరాన్ని నిరూపించడం చాలా కష్టం గా మారిందని కేంద్రం తెలిపింది. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఈ యాప్‌నకు సంబంధించిన మోసాల ఫిర్యాదులు ఇటీవలి సంవత్సరాలలో భారీ సంఖ్యలో వచ్చాయని పేర్కొంది.

### ఒకరికొకరికి తెలియకుండా..

ఒక్క 2025 సంవత్సరంలోనే రూ.3,086 కోట్ల మోసాలకు సంబంధించి 2.75 లక్షలకు పైగా ఫిర్యాదులు నమోదయ్యాయని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది. అపరిమిత సంఖ్యలో సబ్‌స్క్రైబర్లు ఉన్న టెలిగ్రామ్ ఛానె ళ్లు, పెద్ద సంఖ్యలో ప్రేక్షకులకు సందేశాలను ప్రసారం చేసేందుకు రూపొందించబడ్డాయి. కానీ సబ్‌స్క్రైబర్ల గుర్తింపులు ఒకరికొకరికి తెలియకుండా ఉంటాయని, ఛానెల్ సృష్టికర్త లేదా ఎంపిక చేసిన అడ్మిన్లు మాత్రమే సందేశాలను పోస్ట్ చేయగలరని చెప్పింది. సబ్ స్క్రైబర్లు కేవలం ఆ కంటెంట్‌ను మాత్రమే చూడగలరని కేంద్రం పేర్కొంది. స్థానిక చట్టాలను పాటించకపోవడం, కంటెంట్ మోడరేష న్‌లో వైఫల్యాలు, చట్ట అమలుకు సంబంధించిన ఆందోళనలు వంటి సమస్యలపై చైనా, ఇరాన్, ఫ్రాన్స్, రష్యా, జర్మనీ, బ్రెజిల్ సహా పలు దేశాల్లో టెలిగ్రామ్‌పై తీసుకున్న నియంత్రణ, అమలు చర్యలను కూడా ప్రభుత్వం ప్రస్తావించింది. సహ్యోగ్ పోర్టల్ ద్వారా జారీ చేసిన నోటీసులను టెలిగ్రామ్ పాటిస్తోందని, నీట్ పేపర్ లీక్‌లు, పరీక్షలకు సంబంధించిన మోసాలతో ముడిపడి ఉన్నాయని ఆరోపణలు ఉన్న ఛానెళ్లతో సహా అధికారులు ఫ్లాగ్ చేసిన అన్ని 404 యూఆర్ఎల్‌లకు యాక్సెస్‌ను తొలగించిందని లేదా నిలిపివేసిందని కేంద్రం కోర్టుకు తెలియజేసింది. వివాదాస్పదమైన నీట్ పరీక్షను సజావుగా నిర్వహించేం దుకు కేంద్ర ప్రభుత్వం జూన్ 22 వరకు టెలిగ్రామ్ యాప్‌పై తాత్కాలిక నిషేధం విధించింది. టెలిగ్రామ్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ధ్రువ్ మెహతా, కేంద్రం తరఫున హాజరైన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాల వాదనలు విన్న అనంతరం, ఈ పిటిషన్‌పై హైకోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. అప్పటి వరకు తమ లిఖితపూర్వక వాదనలను సమర్పించాలని ఇరు పక్షాలను కోర్టు ఆదేశించింది.

### నీట్ అభ్యర్థులకు ఉచిత బస్సు ప్రయాణం

మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రతిష్టాత్మక 'నీట్' పరీక్ష రాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. జూన్ 21వ తేదీన జరగబోయే నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించామని, టీజీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డిని ఆదేశించానని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాక ర్ వెల్లడించారు. జూన్ 21న పరీక్షా కేంద్రానికి వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు బస్సు కండక్టర్‌కు తమ 'నీట్ హాల్ టికెట్' చూపిస్తే సరిపోతుందని తెలిపారు. దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షా కేంద్రాలు ఉన్న రూట్లలో అదనపు బస్సు సర్వీసులను నడపాలని, స్టాప్‌ల వద్ద బస్సులు విధిగా ఆగేలా చూడాలని ఆర్టీసీ అధికారులను మంత్రి ఆదేశించారు.




## కలెక్టర్, ఎస్పీ చొరవతో.. ట్రిపుల్ ఐటి విద్యార్థినికి మెరుగైన వైద్యం

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 18**

బాసర ట్రిపుల్ ఐటీలో బుధవారం జరిగిన ఘటనలో విద్యార్థిని తీవ్ర గాయాలు పాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. విద్యార్థిని నిజామాబాద్ ఆస్పత్రికి తరలించినప్పటికీ గాయాలు, నొప్పి తీవ్రంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారులతో మాట్లాడి విద్యార్థికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు పంపేందుకు చర్యలు తీసుకున్నాట్లు సమాచారం. దీంతో విద్యార్థికీ నిజామాబాద్ ఆస్పత్రి నుంచి బుధవారం రాత్రి హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కలెక్టర్, ఎస్పీ ప్రత్యేక చొరవ తీసుకోవడంతోనే విద్యార్థికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్టు తెలుస్తుంది.



## తెలంగాణ రాష్ట్ర బట్రాజు సంఘం మంచిర్యాల జిల్లా ఆత్మీయ సమ్మేళనం

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 18**

తెలంగాణ రాష్ట్ర బట్రాజు సంఘం మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనము పద్మశాలి గార్డెన్లో అధ్యక్షులు చక్రధరి సురేందర్ రాజు ప్రధాన కార్యదర్శి అరువరాజు శ్రీనివాస రాజువారి ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రాజు ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్ రాజు రాష్ట్ర మాజీ కార్యదర్శి కేసి పెద్ది రామరాజు గౌరవ అధ్యక్షులు బొల్లెపల్లి భాస్కర్ రాజు తుమికి శంకర్ రాజు పెద్దిరాజు తిరుపతి రాజు గౌరవ సలహాదారులు ఈలపంటి మహేందర్ రాజు చెన్న మాధవుని సత్యం రాజు చెన్న మాధవుని నారాయణరాజు కోశాధికారి తుమికి ప్రవీణ్ కుమార్ రాజు ఆర్గనైజషన్ కార్యదర్శి బొల్లెపల్లి దామోదర్ రాజు సంస్కృతిక కార్యదర్శి వ్యాసభట్టు రాధాకృష్ణ భట్ క్రీడల కార్యదర్శి సరికొండ వీరేంద్ర భట్ ప్రచార కార్యదర్శి బిరుదు రాజు శ్రీధర్ రాజు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## విద్యను వ్యాపారం చేయొద్దు.. బాలల భవిష్యత్తును తీర్చిదిద్దు..

**(పగడాల రామారావు. ప్రజాతీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 18**

గార్ల. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తల్లిదండ్రుల విజ్ఞప్తి చేయునది

విద్యను వ్యాపారంగా చూడవద్దని పేద మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలలపై నమ్మకం ఉంచి పాఠశాలలకు పంపిస్తున్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థల పై ఉన్నది అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా, విద్యార్థిని విద్యార్థుల "యూనిఫాం ,బూట్లు మా దగ్గరే తీసుకోవాలి, పుస్తకాలు మా వద్ద కొనాలి" అనే నియమ నిబంధనలు విధించడం సరైన పద్ధతి కాదు. ప్రభుత్వ నియమాలతో ప్రైవేటు విద్యాసంస్థలు కొనసాగాలి. తల్లిదండ్రులకు తమకు అనుకూలమైన చోట నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసే స్వేచ్ఛ ఉండాలి. పాఠశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి విలువలు, క్రమశిక్షణ అందించడంపై దృష్టి సారించాలి. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపడం శోచనీయమైనది పాఠశాలలు డబ్బు అర్జించే, సంపాదించే కేంద్రాలుగా కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఆలయాలుగా ఉండాలి. విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని కాపాడే విధంగా అన్ని ప్రైవేట్ పాఠశాలలు వ్యవహరించాలని తల్లిదండ్రులు పేరెంట్స్ కోరుతున్నారు.



## మాసాయిపేట్ మండలం బొమ్మరం గ్రామంలో ప్రభుత్వ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) జూన్ 18**

మెదక్ జిల్లా మాసాయిపేట్ మండలం బొమ్మారం ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన బొమ్మరం సర్పంచ్ సర్పంచ్ రమేష్ ప్రభుత్వ, అంగన్వాడి,విద్యార్థులకు స్వాగతం పలుకుతూ అక్షరాభ్యాసం చేయించారు విద్యార్థులకు ఒకటో తరగతి నుండి ఐదవ వ తరగతి వరకు నోట్ బుక్స్ పుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ ద్వారా పెద్దపెద్ద పదవుల్లో ఉన్నారని ప్రభుత్వం నాణ్యమైన విద్య అందించడానికి సిద్ధంగా ఉందని పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చేర్పించాలని నాణ్యమైన భోజన తో పాటు నాయనమైన విద్య అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ సంతోషినీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

# నీట్ పరీక్షకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 18**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో ఈ నెల 21న నిర్వహించనున్న నీట్ పరీక్ష నేపథ్యంలో మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి గురువారం,పరిశీలించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలతో పాటు ఇతర పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.మంచిర్యాలలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు,పేర్కొన్నారు. నాలుగు కేంద్రాల్లో మొత్తం 1,204 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతుండగా, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని,తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో భారతీయ నాగరిక భద్రతా సంహిత బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 ప్రకారం నలుగురికి మించిన గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.సెక్టార్ సూపరింటెండెంట్లతో సమావేశమై అవసరమైన సూచనలు చేసినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లకు కమిటీ ద్వారా ప్రత్యేక సూచనలు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది పరీక్షా కేంద్రాల వద్ద అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ,తనిఖీలు చేపట్టి అభ్యర్థులను లోపలికి అనుమతిస్తారని, తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావద్దని, సూచించారుతల్లిదండ్రులు పరీక్ష ప్రారంభ సమయానికి ముందుగానే విద్యార్థులతో కలిసి కేంద్రాలకు చేరుకుని పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు తదితరులు పాల్గొన్నారు.



## నిధులు లేక ఉపాధి హామీ పనులకు వెళ్లిన గాజులపల్లి సర్పంచ్ కారెంగుల సుధాకర్

**మంథని, జూన్-18 (ప్రజాతీర్పు)**

మంథని మండలంలోని గాజులపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ కారెంగుల సుధాకర్ ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉపాధి హామీ కూలీ పనులకు వెళ్లడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ, గ్రామపంచాయితీలకు అవసరమైన నిధులు అందకపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, మౌలిక వసతుల నిర్వహణ వంటి అనేక పనులు నిధుల కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీని ఆశ్రయిస్తున్నప్పటికీ, నిధులు లేక పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయితీలకు పెండింగ్ నిధులు విడుదల చేసి, గ్రామాల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకే తాను ఉపాధి హామీ పనులకు వెళ్లినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం కలిసి పనిచేసి గ్రామపంచాయితీలను ఆర్థికంగా బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ ఘటనతో గ్రామపంచాయితీల ఆర్థిక పరిస్థితి, నిధుల కొరత వంటి సమస్యలు మరోసారి వెలుగులోకి వచ్చాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



## నీటి సమస్య తీర్చిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 18**

నిర్మల్ జిల్లా కుంటల మండలంలోని మేధాన్పూర్ గ్రామ అనుబంధ గ్రామమైన మహాదేవ్ తండాలో నీటి ఎద్దడి చాలా ఉంది కొన్ని రోజుల క్రితం మాజీ శాసనసభ్యులు గాడ్డి గారి విఠల్ రెడ్డి, ఆ గ్రామానికి వెళ్ళినప్పుడు వారు మా యొక్క తండాలో నీటి ఎద్దడి చాలా ఉంది సార్ మాకు బోర్ వేయించాలని కోరగా మాజీ శాసనసభ్యులు గాడ్డీ గారి విఠల్ రెడ్డి,ఈ విషయాన్ని మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి బోరును మంజూరు చేయించడం జరిగింది.బోరు మంజూరు చేయించి ఇచ్చినందుకు మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గౌరవనీయులు జూపల్లి కృష్ణారావుకి, మాజీ శాసనసభ్యులు గాడ్డిగారి విఠల్ రెడ్డికీ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పద్మా రాజన్న ఉపసర్పంచ్ కళ్యాణ్ రామారావు,మాజీ సర్పంచ్ మోర్ చంద్రకాంత్,వార్డ్ మెంబర్ రాథోడ్ సమిత్రాబాయి, రాథోడ్ రోహిదాస్, జాదవ్ పరమేశ్వర్ జాదవ్,ఇందల్,రాథోడ్ గణపతి, జాదవ్ ప్రకాష్, రాథోడ్ ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిందే వెంకటరావు,కార్యం భీమన్న,సాయినాథ్,సయ్యద్ అబ్దుల్ షా మరియు తదితరులు పాల్గొన్నరు.




## విత్తన, విక్రయ దుకాణాల తనిఖీ

**ఖానాపూర్, జూన్ 18 (ప్రజా తీర్పు ప్రతినిధి:)**

ఈరోజు ఖానాపూర్ మండల ఎస్సై జి. రామ్మోహన్ మరియు మండల వ్యవసాయ అధికారి, ఖానాపూర్ బి. శ్రీనివాస్ సంయుక్తంగా, విత్తన విక్రయ దుకాణాలను తనిఖీ చేసినారు. డీలర్లు కచ్చితంగా విత్తన చట్టము 1966 ప్రకారం, ప్రభుత్వం అనుమతించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అందజేయాలని, గరిష్ట అమ్మకపు ధరను మించి రైతులకు అమ్మకూడదని, కచ్చితంగా రైతులకు రసీదు ఇచ్చి మాత్రమే విత్తనాలు విక్రయించాలని సూచించారు. విత్తన చట్ట నియమ నిబంధనలను అతిక్రమిస్తే తగు చర్యలు ఉంటాయని తెలిపారు..



## మంచిర్యాల : చెన్నూర్ లో పోలీసుల తనిఖీల్లో గంజాయితో పట్టుబడ్డ నలుగురు యువకులు :

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్)జూన్ 18**

చెన్నూర్ చెరువు కట్ట ఏరియా లో అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు యువకుల వద్ద నుండి 160 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారి వద్ద నుండి ద్విచక్రవాహనం,మొబైల్ ఫోన్, 1500/-రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెన్నూర్ సీఐ బన్సీలాల్ తెలిపారు.

# మంథని నియోజకవర్గంలోని ఐదు మండలాలకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద 5.60 కోట్ల నిధులు మంజూరు

**మంథని, జూన్-18 (ప్రజాతీర్పు)**

మంథని నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహాముత్తారం, మహదేవ్‌పూర్, మల్హర్‌రావు, పలిమెల మండలాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద నూతన గ్రామపంచాయితీ భవనాలు, సీసీ రోడ్లు, డ్రైన్లు మరియు ఇతర అభివృద్ధి పనుల కోసం మొత్తం రూపాయలు 5 కోట్ల 60 లక్షల నిధులు మంజూరయ్యాయి. నూతన గ్రామపంచాయితీ భవనాల నిర్మాణానికి రూ.60 లక్షలు కేటాయించారు. కాటారం మండలంలోని నస్తూర్‌పల్లి గ్రామానికి రూ.20 లక్షలు, మహదేవ్‌పూర్ మండలంలోని చంద్రుపల్లి గ్రామానికి రూ.20 లక్షలు, మహాముత్తారం మండలంలోని కొర్లకుంట గ్రామానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయి.



కాటారం మండలానికి మొత్తం రూ.1.45 కోట్లు మంజూరయ్యాయి. ఆదివారంపేట, అంకుసాపూర్, బయ్యారం, ధన్వాడ, ధర్మసాగర్, గుమ్మళ్లపల్లి, గుండ్రాత్‌పల్లి, జాదరావుపేట, కొత్తపల్లి, మద్దులపల్లి, మేడిపల్లి, నస్తూర్‌పల్లి, శంకరంపల్లి గ్రామాలకు తలా రూ.5 లక్షలు కేటాయించారు. చిద్నేపల్లి--దంతలపల్లి, చింతకాని, దామెరకుంట--లక్ష్మీపూర్, ఇబ్రహీంపల్లి, కాటారం గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున మంజూరయ్యాయి. గంగారం గ్రామానికి రూ.15 లక్షలు, రేగులగూడెం పరిధిలోని దేవరాంపల్లి--గోపాల్‌పూర్ గ్రామాలకు కలిపి రూ.15 లక్షలు కేటాయించారు. మహాముత్తారం మండలానికి మొత్తం రూ.1.15 కోట్లు మంజూరయ్యాయి. గండికామారం, జీలపల్లి, కనుకునూర్, కొర్లకుంట, మాదారం, మహబూబ్‌పల్లి, ములుగుపల్లి, నల్లగుంట మీనాజీపేట, నర్సింగాపూర్, నిమ్మగూడెం, పెగడపల్లి, పోలారం, ప్రేమ్‌నగర్, రెడ్డిపల్లి, రేగులగూడెం, సింగంపల్లి, సింగారం, స్తంభంపల్లి, పీకే గ్రామాలకు తలా రూ.5 లక్షలు కేటాయించారు. మహాముత్తారం గ్రామానికి రూ.15 లక్షలు, యామన్‌పల్లి గ్రామానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయి.

మహదేవ్‌పూర్ మండలానికి మొత్తం రూ.95 లక్షలు కేటాయించారు. బెగ్లూర్, బొమ్మాపూర్, చంద్రుపల్లి, ఎడపల్లి, ఎల్కేశ్వరం, ఎన్కపల్లి, కుదురుపల్లి, మద్దులపల్లి, మెట్‌పల్లి, పల్గుల, పెద్దంపేట, రాపల్లికోట గ్రామాలకు తలా రూ.5 లక్షలు మంజూరయ్యాయి. కాళేశ్వరం, సూరారం గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున, మహదేవ్‌పూర్ గ్రామానికి రూ.15 లక్షలు కేటాయించారు. మల్హర్‌రావు మండలానికి మొత్తం రూ.1 కోటి నిధులు మంజూరయ్యాయి. అడ్వాలపల్లి, అన్సాన్‌పల్లి, చిన్నతూండ్ల, ఎడ్లపల్లి, ఇప్పలపల్లి, కొండంపేట, మల్లంపల్లి, మల్లారం, నాచారం, వల్లెంకుంట గ్రామాలకు తలా రూ.5 లక్షలు కేటాయించారు. కొయ్యూరు గ్రామానికి రూ.10 లక్షలు, పెద్దతూండ్ల--గాదంపల్లి గ్రామాలకు కలిపి రూ.10 లక్షలు, రుద్రారం మరియు తాడిచెర్ల గ్రామాలకు తలా రూ.15 లక్షలు మంజూరయ్యాయి. పలిమెల మండలానికి మొత్తం రూ.45 లక్షలు మంజూరయ్యాయి. దమ్మూర్, లెంకలగడ్డ, మోదేడు, ముకునూరు, నీలంపల్లి, పంకెన, సర్వాయిపేట గ్రామాలకు తలా రూ.5 లక్షలు, పలిమెల గ్రామానికి రూ.10 లక్షలు కేటాయించారు. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, గ్రామపంచాయితీ భవనాల నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం వంటి పనులు చేపట్టనున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, గ్రామపంచాయితీ సర్పంచులు, పాలకవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# పత్రికా విలేఖరి పై దాడి చేయడం అమానుష చర్య

- ఖండిస్తున్న వివిధ పార్టీ మరియు వివిధ సంఘాలనాయకులు, పత్రికా మిత్రులు

**నర్సంపేట, జూన్ 18 (ప్రజా తీర్పు ప్రతినిధి)**



ఈనెల 12వ తారీకు రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఆంధ్రప్రభ విలేకరి పాలశీచ సత్యనారాయణ అన్నగారిపైన బీరు సీసా పగులగొట్టి అత్యాయత్నానికి ప్రయత్నించిన రౌడీని వెంటనే అరెస్టు చేసి అతని వెనకాల ఉన్న రౌడీ రాజకీయ నాయకుడు ఎవరో త్వరగా గుర్తించి దోషులకు కఠిన శిక్ష విధించాల్సిందిగా పోలీస్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాము నీతి నిజాయితీ నిబద్ధత గల వ్యక్తిపాలంచసత్యనారాయణ ఎన్నో విషయాలను ప్రజలకు సంక్షేమ ఫలాల గురించి బడుగు బలహీన వర్గాలకు అందాల్సిన రాయితీల గురించి విద్యా వ్యవస్థ గురించి రైతుల గురించి కార్మికుల గురించి కర్షకుల గురించి తన పత్రిక ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ అనునిత్యం ప్రజల కోసం తపించే పాలంచ సత్యనారాయణ ప్రజల మనిషిఅనినిరూపించుకున్నాడు అలాంటి సీనియర్ పాత్రికేయుల పైన రాత్రి సమయాన దాడి చేయడం సిగ్గుచేటు వెంటనే దోషులను శిక్షించాలని ప్రభుత్వాన్ని పోలీసు వ్యవస్థను కోరుచున్నాము లేని ఎడల ధర్నాలు రాస్తారోకోలు ఇంకా ఉధృతమైతాయని తెలియజేస్తున్నాము దోషులు ఎంతటి వారైనా పోలీస్ వారు వెంటనే అరెస్టు చేసి వారికి శిక్ష పడే విధంగా చూడాలని కోరుకుంటున్నాము లేనియెడల దోషులకు ప్రజా కోర్టులో శిక్ష తప్పదు అని తెలియపరుస్తున్నాము నేటి వరకు దోషులు దొరకకపోవడం సిగ్గుచేటుగా భావిస్తున్నాము బీరు సీస పైన నిందితుడి వేలిముద్రలు కచ్చితంగా ఉంటాయి సంఘటన జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలు చాలా ఉన్నాయి కరెంటు పోయినా కూడా సెంట్రల్ బ్యాంకులో సీసీ కెమెరాలు బ్యాటరీ ద్వారా నడిచేటివి ఉన్నాయి కావున దోషులను శిక్షించి పాలంచ సత్యనారాయణకు తగిన న్యాయం చేయగలరని వేడుకుంటున్నాము మా బీసీ సంఘాల నుంచి పత్రికా విలేకరులకు పూర్తి అండదండలు ఉంటాయి సత్యనారాయణ గారు చీమకు కూడా హాని తలపెట్టనటువంటి వ్యక్తి అలాంటి వ్యక్తి పైన ఇలాంటి దృశ్చర్యకు పాల్పడడం సిగ్గుచేటు ఆంధ్రప్రభ విలేకరి గారికి మునుముందు ఏ చిన్న హాని తలపెట్టిన తలపెట్టినటువంటి రౌడీ రాజకీయ నాయకున్ని ప్రజా కోర్టులో శిక్షిస్తామని తెలియజేస్తున్నాం మునుముందు ఇలాంటి సంఘటనను పునరావృతం కాకుండా చూడాలని తెలియజేస్తున్నాం అదేవిధంగా న్యాయవాదులు ఎవరు కూడా నిందితుడికి సహకరించకూడదని బీసీ సంఘాలన్నీ ముక్తకంఠంతో తెలియజేస్తున్నాం. ఈ యొక్క కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు ఈదుల కృష్ణ ఉద్యమకారుల సంఘం నాయకులు జెర్రిపోతుల ప్రభాకర్ పత్రికా విలేకరులు రవి జాఫర్ శ్రీనివాస్ బీసీ రాజ్యాధికార సమితి నాయకులు కొక్కు అశోక్ లింగాల నాగరాజు నాయకులు బోళ్ల స్వామి వేల్పుల సురేష్ తదితరులు పెద్ద ఎత్తున సత్తన్న దగ్గరికి చేరుకోవడం జరిగింది.



## విట్టోలి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) జూన్ 18**

నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని విట్టోలి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్,ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,గ్రామ ప్రజలకు అవసరమైన పరిపాలనా సేవలను మరింత సమర్థవంతంగా,అందించేందుకు నూతన పంచాయతీ భవనం ఉపయోగ పడుతుందని అన్నారు.అనంతరం గ్రామంలో నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. సొంత ఇంటి కల నెరవేరడం ప్రతి కుటుంబానికి ఆనందదాయకమైన విషయమని పేర్కొంటూ, పేద కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని చెప్పారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ,సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,మండల నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశా కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలుతెలియజేసిన రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట, జూన్ 18, ప్రజా తీర్పు ప్రతినిధి:**

నర్సంపేట పట్టణానికి చెందిన సోదరుడు బైరాగోని రఘు ఏర్పాటు చేసిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్,చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శులు కిసారి సాంభ రాజు,మురహరి విజయ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్, బీజేవైఎం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్, జిల్లా ఎస్టి మోర్చా నాయకులు బానోత్ రమేష్, బీజేవైఎంజిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, గోస్కుల సందీప్,బైరాగోనిరాము,నరేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## గోదాముల నిర్మాణాన్ని వేగవంతం చేయండి.

కలెక్టర్ బి. సత్యప్రసాద్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 18.**

సహకార శాఖ ఆధ్వర్యం లో తలపెట్టిన యాభై వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ అధ్యక్షతన ఐదో జిల్లా సహకార అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ధాన్యం సేకరణ లో తెలంగాణ రాష్ట్రం లో మూడో స్థానంలో ఉందన్నారు. పెరుగుతున్న ధాన్యం సేకరణ కు అనుగుణంగా గోదాముల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు వద్ద సహకార శాఖ ఆధ్వర్యంలో గోదాముల నిర్మాణాని కి ఇప్పటికే భూమి కేటాయింపు చేశామన్నారు. మిగతా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారి ని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సహకార సంఘాల ఆధ్వర్యం లో సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసే దిశ గా కార్యాచరణ ను వెంటనే చేపట్టాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జిల్లా సహకార అధికారి ని ఆదేశించారు. కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ,జిల్లా సహకార అధికారి సిహెచ్. మనోజ్ కుమార్ , జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, కరీంనగర్ కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్య నిర్వాణాధికారి సత్యనారాయణ రావు, నాబార్డ్ డి డి ఏం , రెడ్కో అధికారి లక్ష్మి కాంత రావు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారి నవీన్ కుమార్, లక్ష్మి నారాయణ, జిల్లా మత్స్య శాఖ అధికారి సురేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**టిపిసిసి డాక్టర్ సెల్ జనరల్ సెక్రటరీ డాక్టర్.వీరన్న నాయక్...**

**కురవి జూన్ 18 (ప్రజా తీర్పు)**



డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి పథంలో ముందుకు చూపించి తీరుతున్న తరుణంలో మన డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డా.రామచంద్రు నాయక్ ఆదేశాల మేరకు కురవి మండలంలోని జుజ్జుర్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో మీనా--సైద దంపతుల ఇందిరమ్మ ఇల్లును టిపిసిసి డాక్టర్ సెల్ జనరల్ సెక్రటరీ డాక్టర్. వీరన్న నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ బాధవత్ రాము నాయక్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరన్న నాయక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా నిలబెట్టుకుంటుందని మరోసారి నిరూపితమైందన్నారు.పేదలకు సొంత ఇల్లు అనే కలను నిజం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ 10 సంవత్సరాల పాలనలో మోదుగులగూడెం ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని,అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 42 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం డోర్నకల్ ఎమ్మెల్యే కృషికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్.రాంచంద్రు నాయక్ కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జుజ్జుర్ తండా ఉప సర్పంచ్ దారావత్ శరత్ నాయక్, తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ రవి, సీనియర్ నాయకులు బానోత్ శ్రీరామ్, బానోత్ సురేష్, దారావత్ నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తుకారం నాయక్, డాక్టర్. కరుణాకర్, మోదుగులగూడెం సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్ కుమార్,మాధ మల్లయ్య,బానోత్ లచ్చిరామ్, దారావత్ కిస్నా, దారావత్ సాగర్, గోపా తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 18(ప్రజాతీర్పు )**



బాసరలో జరగనున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం బాసర పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే సంవత్సరంలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా పాత పుష్కర ఘాట్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు, అవసరమైన చోట కొత్త ఘాట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్కర ఘాట్లను భక్తులకు కనువిందుగా ఉండేలా సుందరీకరించాలని, కళ్యాణ కట్ట, పిండ ప్రదాన వేదికలు, దుస్తులు మార్చుకునే గదులను తక్షణమే నిర్మించాలని సూచించారు. చేపట్టే ప్రతి నిర్మాణ పనిలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఘాట్ల సమీపంలో భక్తులకు తాగునీటి కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలాగే, ఆయా శాఖల అధికారులు తమకు కేటాయించిన పనులకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ మాస్టర్ ప్లాన్‌పై కూడా చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, బాసర ఆలయ ఈవో అంజనా దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో జగిత్యాల వాసి చింత అభిషేక్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 18.**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సిరిసిల్ల బైపాస్ రోడ్డుపై కారు, డీసీఎం వ్యాన్ ఢీకొన్న ఘటనలో పలువురు గాయపడగా, ఆసుపత్రికి తరలించే క్రమంలో చికిత్స పొందుతూ ఒకరి మృతి సిరిసిల్ల బైపాస్ రోడ్డుపై ఈ ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ విమానాశ్రయం నుంచి తిరిగి వస్తున్న కారు డీసీఎం వ్యాన్‌ను ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది., కారులో జగిత్యాల, రాయికల్, మంచిర్యాల ప్రాంతాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు,ఈ ఘటనలో కారులో ఉన్న వారితో పాటు డీసీఎం వ్యాన్‌లోని వ్యక్తులు కూడా గాయపడ్డారు., ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సిరిసిల్ల జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా చికిత్స పొందుతూ మృతి చెందాడు,, మృతి చెందిన వ్యక్తి జగిత్యాల బిట్ బజారుకు చెందిన చింత శ్రీనివాస్ హోంగార్డు కుమారుడు చింత అభిషేక్ హైదరాబాద్‌లో క్యాబ్ బుకింగ్ యాప్ ద్వారా వాహనాన్ని అద్దెకు తీసుకుని స్వగ్రామాలకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది,



## హుమ్దర్ద్ ఫౌండేషన్ సేవా కార్యక్రమం

**విద్యార్థులకు ఏడాది పాటు ఉచిత ఆటో సౌకర్యం**

**కోరుట్ల జూన్ 18 (ప్రజాతీర్పు)**

విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం హుమ్దర్ద్ ఫౌండేషన్ మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. హాజీపురా ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, ముఖ్యంగా మదాపూర్ కాలనీ ప్రాంతం నుండి పాఠశాలకు రాకపోకలు చేసే విద్యార్థుల కోసం ప్రతిరోజూ ఉచిత ఆటో సౌకర్యాన్ని ఒక సంవత్సరం పాటు అందిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సురక్షితంగా, సమయానికి పాఠశాలకు చేరుకొని తమ విద్యను నిరాటంకంగా కొనసాగించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఈ ఏర్పాటును చేపట్టినట్లు వివరించారు.విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి హుమ్దర్ద్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఫౌండేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుమ్దర్ద్ ఫౌండేషన్ అధ్యక్షులు అబ్దుల్ వసీద్, క్యాషియర్ మహమూద్, కార్యదర్శి అబ్దుల్ హమీద్, ఉపాధ్యక్షులు నవీద్, మీర్జా అర్షద్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుంది..

- పేదల మొహంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం..
- ప్రభుత్వ పథకాల అమలుకు ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 18**



బుధవారం చివ్వేంల మండలంలోని అక్కలదేవి గూడెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్ గారితో కలిసి మండవ నాగరాజు మౌనిక గారి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతిల్లు లేక అద్దె ఇళ్లలో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఇప్పుడు ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా గౌరవప్రదమైన జీవనం అందుతోందన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక భద్రత, ఒక ఆత్మగౌరవం. ఆ గౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అందించేందుకు కట్టుబడి ఉంది అని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల మంజూరు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇళ్లు అందజేస్తూ సొంతింటి కలలను నిజం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సమాన ప్రాధాన్యతతో ఇళ్ల నిర్మాణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు మహిళల ఆర్థిక సాధికారత కోసం మహాలక్ష్మి పథకం, రైతులకు రైతు భరోసా, ఉచిత విద్యుత్, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్, యువతకు ఉపాధి అవకాశాలు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి హామీని అమలు చేస్తున్నామని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని సర్వోత్తమ్ రెడ్డి గారు స్పష్టం చేశారు. అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరగాని ఆంజనేయులు,ఉప సర్పంచ్ అనూష, గ్రామ కాంగ్రెస్ నాయకులు అమరగాని అబ్బులు, మండల కాంగ్రెస్ నాయకులు నంద్యాల సోమిరెడ్డి, పాచ్య నాయక్ తండా సర్పంచ్ సోమాని, గ్రామ కాంగ్రెస్ నాయకులు మిర్యాల గోవింద్ రెడ్డి, అమరగాని సావిత్రి నాగయ్య, మండల కాంగ్రెస్ నాయకులు బొప్పాని అనిల్, పొడిశెట్టి గురువయ్య, పుట్ట వెంకన్న, వేముల చిన్న, అమరగాని రాములు, అమరగాని ఎల్లయ్య, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఏలిమినేటి అభినయ్ నాయుడు, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పడిదల రవి, శాంతయ్య, ఆత్మకూర్(ఎస్) యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లెపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి. తీవ్రగాయాలు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 18**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం, బజార్ ఏరియా కృష్ణ మందిర్ రోడ్ లో ఆరెళ్ల బాలుడి పై వీధి కుక్క గురువారం దాడి చేశాయి స్థానికుల కథనం ప్రకారం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం,గిర్ వెల్లి గ్రామానికి చెందిన ఆరెళ్ల విహాన్ గౌడ్ తల్లిదండ్రులతో కలిసి కిరాణా దుకాణంలో సామాను కోనేందుకు బెల్లంపల్లి పట్టణం లోని బజార్ ఏరియా లోని కృష్ణ మందిర్ రోడ్ కు తల్లి దండ్రుల తో కలిసి వచ్చాడు. బాలుడు తల్లి దండ్రుల తో వీధిలో నడుచు కుంటూ వెళు తుండగా బాలుడిపై వీధి కుక్కలు ఒక్క సారిగా దాడి చేయడంతో బాలుడి మెడపై, తొడల పై తీవ్ర గాయాల య్యాయి. గాయపడిన బాలుడిని వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు బాలుడుకీ చికిత్స అందించిన వైద్యులు



# విద్యను వ్యాపారం చేయొద్దు..

- పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఆలయాలుగా ఉండాలి.

**(పగడాల రామారావు. ప్రజాతీర్పు బయ్యారం మండల ప్రతినిధి) జూన్ 18**

బయ్యారం. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తల్లిదండ్రుల విజ్ఞప్తి చేయునది. విద్యను వ్యాపారంగా చూడవద్దని పేద మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలలపై నమ్మకం ఉంచి పాఠశాలలకు పంపిస్తున్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థల పై ఉన్నది. అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా, విద్యార్థిని విద్యార్థుల "యూనిఫాం ,బూట్లు మా దగ్గరే తీసుకోవాలి, పుస్తకాలు మా వద్ద కొనాలి" అనే నియమ నిబంధనలు విధించడం సరైన పద్ధతి కాదు. ప్రభుత్వ నియమాలతో ప్రైవేటు విద్యాసంస్థలు కొనసాగాలి. తల్లిదండ్రులకు తమకు అనుకూలమైన చోట నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసే స్వేచ్ఛ ఉండాలి. పాఠశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి విలువలు, క్రమశిక్షణ అందించడంపై దృష్టి సారించాలి. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపడం శోచనీయమైనది పాఠశాలలు డబ్బు అర్జించే, సంపాదించే కేంద్రాలుగా కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఆలయాలుగా ఉండాలి. విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని కాపాడే విధంగా అన్ని ప్రైవేట్ పాఠశాలలు వ్యవహరించాలని తల్లిదండ్రులు పేరెంట్స్ కోరుతున్నారు.



# చివ్వెంల పోలీస్ స్టేషన్.. చివ్వెంల పోలీస్ ఆపరేషన్ చబుత్రా..

## స్థానిక ఎస్ఐ అధ్వర్యంలో అర్ధరాత్రి విస్తృత తనిఖీలు..

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 18**

సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు చివ్వెంల మండల పరిధిలో పోలీసులు ఆపరేషన్ చబుత్రా కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక నిఘా తనిఖీల్లో భాగంగా చివ్వెంల సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) తన సిబ్బందితో కలిసి జాతీయ రహదారి (చీఎ-65) వెంట ఉన్న పలు హోటళ్లు, లాడ్జీలలో, దాబాలలోముమ్మర సోదాలు చేపట్టారు.ఈ ఆపరేషన్ చబుత్రా తనిఖీల ముఖ్య ఉద్దేశాలు, శాంతిభద్రతల పరిరక్షణ, అర్ధరాత్రి వేళల్లో అనవసరంగా తిరిగే వ్యక్తులను నియంత్రించడం, శాంతిభద్రతలను కాపాడటం అని ఎస్ఐ అన్నారు. జాతీయ రహదారి పరిసరాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు (డ్రగ్స్, గంజాయి రవాణా, దొంగతనాలు, మద్యం సేవించి గొడవలు చేయడం జరగకుండా నిరోధించడం లో భాగంగా చర్యలు చేపట్టాం అన్నారు. మండల పరిధిలోని లాడ్జీలు, హోటళ్లకు వచ్చే కొత్త వ్యక్తుల వివరాలను, వారి ఆధార్ కార్డులను మరియు సీసీటీవీ (జజుఎ) కెమెరాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది. హోటళ్లు, లాడ్జ్ యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే తక్షణమే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత రోడ్లపై గుంపులుగా చేరి కాలక్షేపం చేసే యువతకు, రోడ్డు పక్కన బైక్‌లపై తిరిగే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు.




# ఏ డి ఎం సి నియామకంపై మున్సిపాలిటీ కమిషనర్ కి 28వ వార్డు కౌన్సిలర్ వినతిపత్రం

**నర్సంపేట జూన్ 18 (ప్రజా తీర్పు)**

నర్సంపేట మునిసిపాలిటీలో ఏ డి ఎం సి పోస్టు నియామకంలో జరుగుతున్న అవకతవకలపై 28వ వార్డు కౌన్సిలర్ జూలూరి రోజా రాణి మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రోజా రాణి గారు మాట్లాడుతూ, ప్రభుత్వం నియమించిన ఏ డి ఎం సి కి బాధ్యతలు అప్పగించకుండా వెనక్కు పంపడం, తాత్కాలిక పద్ధతిలో అర్హతలు లేని వారిని నియమించే ప్రయత్నం చేయడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారమే భర్తీ చేయాలి. ఏ అర్హతలతో నియామకం చేస్తున్నారో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నది. సొంత మనుషులను నియమించి అవకతవకలను కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతున్నదేమోనని ప్రజలు అనుమానిస్తున్నారు"లి అని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆమోదంతో వచ్చిన, ప్రభుత్వ సర్వీసుకు చెందిన అర్హులైన వ్యక్తిని మాత్రమే ఏ డి ఎం సి. గా నియమించాలనిలి వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, కాసుల నాగేంద్రబాబు, ఠాగూర్ విజయ్ సింగ్, చేను నరేష్, బిజెపి నాయకులు, 28వ వార్డు ప్రజలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# నామిండ్ల రమేష్ రజిత దంపతులకు ఘనంగా పెళ్లిరోజు వేడుకలు

**నర్సంపేట జూన్ 18 (ప్రజా తీర్పు ప్రతినిధి)**



తిమ్మంపేటలో నామిండ్ల రమేష్ రజిత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా నర్సంపేట వర్కింగ్ జర్నలిస్ట్ ల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా పెళ్లి రోజు వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి యూనియన్ సభ్యులు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై దంపతులను ప్రేమాభిమానాలతో అభినందించారు ఈ సందర్భంగా దంపతులకు శాలువతో సత్కారం చేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు జర్నలిస్టు మధ్య స్నేహభావం ఐక్యత గౌరవాన్ని ప్రతిబింబించేలా ఈ వేడుక నిలిచింది యూనియన్ అధ్యక్షుడు ఈదుల కృష్ణ మాట్లాడుతూ దంపతులు జర్నలిజం రంగంలో అందిస్తున్న సేవలు అన్ని జర్నలిస్టుల ఐక్యతకు వారి సహకారం మరువలేనిదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు విలేకరులు పాల్గొని దంపతులు కు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు తెలిపిన వారు ఈదుల కృష్ణ పాలడుగుల రవి భూక్య వెంకన్న మహమ్మద్ పాషా గూడెపు అమరేందర్ జాఫర్ సుమన్ కుటుంబ సభ్యులు చిన్నారులు పాల్గొనడంతో వేదిక మరింత ఆనందభరితంగా ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకోవడం జరిగింది

# ప్రజల మధ్యే ప్రజాప్రతినిధి

- సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కార్యక్రమాలు
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్
- గ్రామీణ అభివృద్ధికి మరో అడుగు.. రూ.1 కోట్ల సీసీ రోడ్ల పనులకు శ్రీకారం..
- విఠలేశ్వరుని ఆశీస్సులతో ప్రజాసేవ.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..



**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజాతీర్పు భైంసా) జూన్ 18**

నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వశీ నిరుపేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. లబ్ధిదారులు మంజూరు పత్రాలను సద్వినియోగం చేసుకొని త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.

**ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే..**

కుభీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కళాశాలలో విద్యార్థుల హాజరు, బోధన పరిస్థితులు, మౌలిక వసతులను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడి బోధన నాణ్యతపై ఆరా తీశారు. కొంతమంది ఉపాధ్యాయులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించడాన్ని గుర్తించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకుండా సమయపాలనతో బోధన నిర్వహించాలని ఉపాధ్యాయులకు హెచ్చరించారు. విద్యా ప్రమాణాల పెంపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు.

**ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.1 కోటి సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ.**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సుమారు రూ.1 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ముధోల్ ఎమ్మెల్యే శ్రీ పవార్ రామారావు పటేల్ గారు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కొత్తగా నిర్మించనున్న సీసీ రోడ్లు గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను తొలగిస్తాయని తెలిపారు. పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

**విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే.**

ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, కుభీర్ మండలంలోని ప్రసిద్ధ విఠలేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై చర్చించారు. ఆలయ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసి ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలనికోరారు.కార్యక్రమంలోఅధికారులు,ప్రజాప్రతి నిధులుమండలనాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతల రక్షణ, నేరాల నివారణలో భాగంగా జిల్లా పోలీస్ డ్రైవ్..

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 18**

జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ చబుత్రా కార్యక్రమం చేపట్టి రాత్రి 11 గంటల నుండి అన్ని పోలీసు స్టేషన్ ల పరిధిలో తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా సూర్యాపేట పట్టణ కేంద్రంలో సిఐ వెంకటయ్య అధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. అనుమానం ఉన్న వ్యక్తుల వెలుద్రలు తనిఖీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించాం అని సిఐ తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణ ఉంటాం అన్నారు. రాత్రింబవళు ్ ప్రజల రక్షణలో పని చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు సందీప్ రెడ్డి, మహేందర్, వెంకన్న, సిబ్బంది ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 18(ప్రజాతీర్పు ):**



వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రజలంతా బాధ్యతగా మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మామడ మండలం లింగాపూర్ తండాలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పలువురు అధికారులు, విద్యార్థులతో కలిసి సామూహికంగా మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రజలంతా విరివిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడే ఈ మహా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని వివరించారు. అంతకుముందు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్రంగూడా ఈకో పార్కును ప్రారంభం చేసి వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన కార్యక్రమాన్ని, మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో కలెక్టర్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి, తహసిల్దార్ శ్రీనివాస్, రైతులు, విద్యార్థులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మండల ఉపసర్పంచుల ఫోరం నూతన కమిటీ ఏర్పాటు

## ఉపాధ్యక్షుడిగా ధీకొండ ప్రేమ్‌నాథ్ ఎంపిక

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 18**



జగిత్యాల పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్టా కార్తీక్, ప్రధాన కార్యదర్శి మెరుగు జంపన్న, అలియా జానీ, ఉపాధ్యక్షులు గణవేని నందిని, మల్లేష్ యాదవ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ముత్యాల స్వామి ఆధ్వర్యంలో జగిత్యాల మండల ఉపసర్పంచుల ఫోరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధర్మారం గ్రామానికి చెందిన ధీకొండ ప్రేమ్‌నాథ్‌ను మండల ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా నియమించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు ఉపసర్పంచుల సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్ర అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ఉపసర్పంచులు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, ఉపసర్పంచుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామీణాభివృద్ధికి కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.



# అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్18**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం గ్రామం కోస్నపల్లె అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ జేల్లా అఖిల.అనిల్ కుమార్ చిన్నారులకు గురువారం రోజు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని చిన్నారులకు అంగన్వాడి కేంద్రం అమ్మబడి లాంటిదని అర్హులైన చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ స్రవంతి .అంగన్వాడి టీచర్లు, రాజేశ్వరి. రమాదేవి.ఆయా భారతి. ఏఎన్ఎం లక్ష్మి.తల్లులు, పిల్లలు,గ్రామ.గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు కల్పించిన 2 బి ఎచ్ కె జేఏసీ

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా) జూన్ 18**



మేడ్చల్ జిల్లా, కాప్రా డివిజన్, అహ్మద్‌గూడ, గురువారం డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో నివసిస్తున్న పేద కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ డిగ్నిటీ హౌసింగ్ కాలనీస్ 2 బిహెచ్‌కే జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐదుగురు నీరు పేద కుటుంబాల విద్యార్థులకు ప్రముఖ విద్యాసంస్థలైన ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ది సిటీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, గౌతమీ హై స్కూల్‌లలో ఉచిత ప్రవేశాలు కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత గౌడ్ విద్యార్థులను అభినందిస్తూ, విద్యే జీవితాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు విద్యకు అడ్డంకి కాకూడదని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా సమాజంలోని ప్రతి వర్గం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ డిగ్నిటీ హౌసింగ్ కాలనీస్ చైర్మన్ విద్యాసాగర్ చేపడుతున్న విద్యా సేవలు అభినందనీయమని, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు నిర్మించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలకు ప్రముఖ ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు కల్పించడం ఆనందంగా ఉందని, విద్యాసాగర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తరించి ఎక్కువ మంది విద్యార్థులకు ప్రయోజనం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ 2బిహెచ్‌కే జేఏసీ అధ్యక్షుడు సందీప్, కార్యదర్శి శివ, సభ్యుడు రాము, తల్లిదండ్రులు, కాలనీ ప్రతినిధులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రభ విలేకరి పాలంచ సత్యనారాయణ పై హత్య ప్రయత్నం

**నర్సంపేట జూన్ 18 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

ఈనెల 12వ తారీకు రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఆంధ్రప్రభ విలేకరి పాలశీచ సత్యనారాయణ అన్నపైన బీరు సీసా పగులగొట్టి అత్యాయత్నానికి ప్రయత్నించిన రౌడీని వెంటనే అరెస్టు చేసి అతని వెనకాల ఉన్న రౌడీ రాజకీయ నాయకుడు ఎవరో త్వరగా గుర్తించి దోషులకు కఠిన శిక్ష విధించాల్సిందిగా పోలీస్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాము నీతి నిజాయితీ నిబద్ధత గల వ్యక్తి పాలంచ సత్యనారాయణ ఎన్నో విషయాలను ప్రజలకు సంక్షేమ ఫలాల గురించి బడుగు బలహీన వర్గాలకు అందాల్సిన రాయితీల గురించి విద్యా వ్యవస్థ గురించి రైతుల గురించి కార్మికుల గురించి కర్షకుల గురించి తన పత్రిక ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ అనునిత్యం ప్రజల కోసం తపించే పాలంచ సత్యనారాయణ ప్రజల మనిషి అని నిరూపించుకున్నాడు అలాంటి సీనియర్ పాత్రికేయుల పైన రాత్రి సమయాన దాడి చేయడం సిగ్గుచేటు వెంటనే దోషులను శిక్షించాలని ప్రభుత్వాన్ని పోలీసు వ్యవస్థను కోరుచున్నాము లేని ఎడల ధర్నాలు రాస్తారోకోలు ఇంకా ఉధృతమైతాయని తెలియజేస్తున్నాము దోషులు ఎంతటి వారైనా పోలీస్ వారు వెంటనే అరెస్టు చేసి వారికి శిక్ష పడే విధంగా చూడాలని కోరుకుంటున్నాము లేనియెడల దోషులకు ప్రజా కోర్టులో శిక్ష తప్పదు అని తెలియపరుస్తున్నాము నేటి వరకు దోషులు దొరకకపోవడం సిగ్గుచేటుగా భావిస్తున్నాము బీరు సీస పైన నిందితుడి వేలిముద్రలు కచ్చితంగా ఉంటాయి సంఘటన జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలు చాలా



ఉన్నాయి కరెంటు పోయినా కూడా సెంట్రల్ బ్యాంకులో సీసీ కెమెరాలు బ్యాటరీ ద్వారా నడిచేటివి ఉన్నాయి కావున దోషులను శిక్షించి పాలంచ సత్యనారాయణకు తగిన న్యాయం చేయగలరని వేడుకుంటున్నాము మా బీసీ సంఘాల నుంచి పత్రికా విలేకరులకు పూర్తి అండదండలు ఉంటాయి సత్యనారాయణ చీమకు కూడా హాని తలపెట్టనటువంటి వ్యక్తి అలాంటి వ్యక్తి పైన ఇలాంటి దృశ్చర్యకు పాల్పడడం సిగ్గుచేటు ఆంధ్రప్రభ విలేకరి కి మునుముందు ఏ చిన్న హాని తలపెట్టిన తలపెట్టినటువంటి రౌడీ రాజకీయ నాయకున్ని ప్రజా కోర్టులో శిక్షిస్తామని తెలియజేస్తున్నాం మునుముందు ఇలాంటి సంఘటనను పునరావృతం కాకుండా చూడాలని తెలియజేస్తున్నాం అదేవిధంగా న్యాయవాదులు ఎవరు కూడా నిందితుడికి సహకరించకూడదని బీసీ సంఘాలన్నీ ముక్తకంఠంతో తెలియజేస్తున్నాం. ఈ యొక్క కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ పత్రిక విలేకరులు వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు ఈదుల కృష్ణ పాలడుగుల రవి రిపోర్టర్ జాఫర్ రిపోర్టర్ శ్రీనివాస్ రిపోర్టర్ ఉద్యమకారుల సంఘం నాయకులు జెర్రిపోతుల ప్రభాకర్ బీసీ రాజ్యాధికార సమితి నాయకులు కొక్కు అశోక్ లింగాల నాగరాజు నాయకులు బోళ్ల స్వామి వేల్పుల సురేష్ తదితరులు పెద్ద ఎత్తున సత్తన్న దగ్గరికి చేరుకోవడం జరిగింది

## వృద్ధులను విస్మరిస్తే శిక్షార్హులే సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్18**



వృద్ధ తల్లిదండ్రులను విస్మరించే వారు శిక్షార్హులేనని, ఆ వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షులు పబ్బా శివానందం ఆధ్వర్యంలో 15వ ప్రపంచ వృద్ధుల వేధింపుల నిరోధక అవగాహన దినోత్సవంను అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 24 మంది సీనియర్ సిటిజెన్లను టాస్కా రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా అసోసియేషన్ మెమంటోలు, చట్టం పిలుపు పుస్తకాలను అందించి పట్టు శాలువాలతో సన్మానించారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్,జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మెట్ పల్లి ఆర్డీ వో నర్సింహా రావులు వృద్ధుల కేసుల పరిష్కారం లో తమ అసోసియేషన్ సహకారం తో రాష్ట్రములో నెంబర్ వన్ గా నిలిచారన్నారు. తల్లి దండ్రులైన వృద్ధులను నిరా ధరణ కు, వేధింపులకు గురించేస్తే వారి కొడుకులు, కూతుర్లు, వారసులకు 6 మాసాల జైలు శిక్ష తో పాటు జరిమానా ఆర్డీవో విధిస్తారని, మాయ మాటల్తో, మోసం తో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకొని పోషించక పోతే తిరిగి అట్టి ఆస్తులను తల్లి దండ్రుల పే రిట మార్చే అధికారం తో పాటు ప్రభుత్వ ఉద్యోగులయి న వారు తమ తల్లి దండ్రుల ను నిరాధరణకు గురి చేస్తే వారి వేతనం లో నుంచి ప్రతి నెల 15 శాతం లేదా, రూ. 10 వేలు కట్ చేయించి వారి తల్లి దండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయించే అధికారం కలెక్టర్ కు ఉందని చట్టాల్లోని అంశాలను వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టాన్ని అమలులోకి తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి,సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి,జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం ఎం. డి. యాకూబ్,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షులు ఎం. డి. సైఫోద్దీన్, గుంటుక సాంబ మూర్తి,కోశాధికారి ఏన్. లక్ష్మి నారాయణ, ఏ. వెంకటేశ్వర్ రావు, అశోక్, ప్రకాష్,కోరుట్ల, కథలాపూర్, మేడి పల్లి మండలాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం...

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...**

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 18.**

మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును, సమాజ శ్రేయస్సును తీవ్రంగా దెబ్బతీస్తున్న నేపథ్యంలో వాటి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న "యాంటీ డ్రగ్స్ 3కే రన్" పోస్టర్‌ను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన అనేది ఒక్క శాఖ లేదా సంస్థ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని అన్ని వర్గాల సమిష్టి కృషితోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశమని, ఈ దిశగా ఐఎంఏ జగిత్యాల చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో యాంటీ డ్రగ్స్ 3కే రన్‌లో పాల్గొని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ యాంటీ డ్రగ్స్ 3కే రన్ యువతలో ఆరోగ్యకర జీవనశైలిపై చైతన్యం కల్పించడంతో పాటు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన పెంపొందించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, డా. గడ్డం వేణుగోపాల్ రెడ్డి, చింతా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరీకరణా? రైతుల గుండెకోతా?

- దొంతికుంట పనుల్లో నిబంధనలు బేఖాతరు, కోర్టు ఆదేశాల ఉల్లంఘన?
- గ్రావెల్‌కు బదులు చెరువు మట్టితోనే కట్ట నిర్మాణం, నాణ్యతపై ప్రజల ప్రశ్నలు
- పొలాలు ఆక్రమిస్తున్నారంటూ రైతుల గగ్గోలు, మరోసారి కోర్టుకు వెళ్లే యోచన!

**అశ్వారావుపేట, జూన్ 18,(ప్రజా తీర్పు )**



అశ్వారావుపేట ప్రజలకు ఆహ్లాదాన్ని పంచాలనే నెపంతో చేపడుతున్న 'దొంతికుంట సుందరీకరణ' పనులు ఇప్పుడు స్థానిక రైతుల పాలిట శాపంగా మారాయి. రూ. 5 కోట్ల భారీ బడ్జెట్‌తో రింగు బండ, వాకింగ్ ట్రాక్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలు, ఆక్రమణలు చూసి రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. గతంలోనూ రూ. 2 కోట్ల ప్రజాధనం వృధా అయిందనే ఆరోపణలు ఉండగా, తాజాగా చేపట్టిన పనులు కూడా ఆదిలోనే హంసపాదులా మారడంపై అశ్వారావుపేట ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

### కోర్టుకు చెప్పింది ఒకటి.. క్షేత్రస్థాయిలో చేసేది ఒకటి!

దొంతికుంట బఫర్ జోన్‌లో ఉన్న తమ భూముల పరిస్థితి ఏమిటని గతంలో హక్కుదారులు కోర్టును ఆశ్రయించారు. ఆ సమయంలో ఇరిగేషన్ అధికారులు స్పందిస్తూ.. ప్రైవేటు వ్యక్తుల భూముల జోలికి వెళ్లబోం కేవలం దొంతికుంట లోపల మాత్రమే అభివృద్ధి పనులు చేస్తాం అని కోర్టుకు ప్రమాణ పత్రం సమర్పించి అనుమతులు తెచ్చుకున్నారు. ?కానీ, ప్రస్తుతం పనులు జరుగుతున్న తీరు చూస్తే అధికారులు కోర్టుకు ఇచ్చిన మాటను తుంగలో తొక్కినట్లు స్పష్టమవుతోంది. కనీసం ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా, ప్రైవేటు వ్యక్తుల పొలాల్లోకి ఏకంగా నాలుగు మీటర్ల మేర మట్టి గుట్టలు పోస్తూ పెద్ద కట్టను నిర్మిస్తున్నారు. దీంతో తమ సాగు భూములు కోల్పోతున్నామని రైతులు బజారున పడి ఆందోళన చెందుతున్నారు.

### ఆయకట్టు కాలువల పూడ్చివేత

ఒకవైపు వర్షాకాలం ప్రారంభమవుతుండటంతో రైతులు సాగు పనుల్లో నిమగ్నమవ్వాల్సి ఉంది. కానీ సుందరీకరణ పనుల పుణ్యమా అని ఆయకట్టు రైతాంగానికి సాగునీరు అందించే కీలకమైన కాలువలను పూడ్చివేశారు. బిల్లుల కోసం ఆరాటపడుతూ తమ పొలాలను, సాగునీటి వ్యవస్థను నాశనం చేస్తున్నారని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

### గ్రావెల్ ఎటు పోయింది? చెరువు మట్టితోనే కట్టలా?

ప్రభుత్వ నిబంధనలు, ఆర్డర్ కాపీ ప్రకారం కట్ట బలంగా ఉండటం కోసం నాణ్యమైన గ్రావెల్ మొరము పోసి నిర్మించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ కాంట్రాక్టర్లు, అధికారులు చేతులు కలిపి నిబంధనలను గాలికి వదిలేశారు. దొంతికుంటకు ఆనుకుని ఉన్న ఈదుల చెరువు నుండి నాసిరకం మట్టిని తెచ్చి ఇక్కడ కట్టను లేపుతున్నారు. కేవలం నిధులు నొక్కేయడానికే ఈ నాసిరకం పనులు చేస్తున్నారని, రేపు వర్షాలు పడితే ఈ మట్టి కట్ట నిలబడుతుందా అని స్థానికులు నిలదీస్తున్నారు.

### హక్కులు కాపాడాలంటూ ప్రభుత్వానికి డిమాండ్

అభివృద్ధి జరగాల్సిందే కానీ అది రైతుల పొట్టగొట్టి, వారి హక్కులను కాలరాస్తూ చేయడం ఎంతవరకు సబబని అశ్వారావుపేట రైతాంగం ప్రశ్నిస్తోంది. ?తక్షణమే ఇరిగేషన్ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని, ?రూ. 5 కోట్ల నిధులతో జరుగుతున్న పనుల్లోని అవకతవకలపై విచారణ చేపట్టాలని, ?రైతుల పొలాల్లో పోసిన మట్టి కుప్పలను తొలగించి, పూడ్చివేసిన సాగునీటి కాలువలను పునరుద్ధరించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.?ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే, తమ హక్కుల రక్షణ కోసం మరోసారి న్యాయస్థానాన్ని ఆశ్రయించి పనులను అడ్డుకుంటామని, అవసరమైతే ఆందోళన బాట పడతామని రైతులు హెచ్చరిస్తున్నారు. దొంతికుంట సుందరీకరణతో పాటు రైతులు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా, వారి హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రజలు కోరుతున్నారు.

## బిసి విద్యార్థులు ప్రీ -మెట్రిక్ స్కాలర్ షిప్‌ల రెన్యూవల్ చేసికోవాలి

**జిల్లా బిసి సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి శ్రీనివాస్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 18(ప్రజాతీర్పు ):**



బీసీ విద్యార్థులు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల రెన్యువల్ చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాల రెన్యువల్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. అర్హులైన విద్యార్థులు ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు విద్యాసంస్థల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం త్వరలోనే అందించనుందని అన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, ఆ దరఖాస్తు పత్రాల జిరాక్స్ కాపీలను సంక్షేమ శాఖ కార్యాలయంలో తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ కోసం అభ్యర్థులు బీసీ కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్ సంఖ్యతో అనుసంధానమైన బ్యాంక్ ఖాతా వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ వివరాలన్నింటినీ ఆన్ లైన్లో ఖచ్చితంగా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ ఉపకార వేతనాలకు సంబంధించిన ఇతర పూర్తి వివరాల కోసం నేరుగా శాఖ కార్యాలయాన్ని సందర్శించవచ్చున్నారు. మరింత సమాచారం కొరకు, సందేహాల నివృత్తి కొరకు 9849290043 నంబరును సంప్రదించవచ్చునని తెలిపారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియకు రాజకీయ పార్టీల సహకారం అవసరం

**బీఎల్ఏల జాబితాలను వెంటనే సమర్పించాలి: దాసరి కిషోర్**

**అశ్వారావుపేట, జూన్ 18, (ప్రజా తీర్పు )**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) పూర్తి సహకారం అందించాలని అశ్వారావుపేట తహసీల్దార్, సహాయ ఎన్నికల అధికారి దాసరి కిషోర్ కోరారు. గురువారం రైతు వేదికలో బీఎల్‌వోలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బీఎల్ఏలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించేందుకు ఇంకా సమర్పించని బూత్ లెవల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే అందజేయాలని సూచించారు. ఈ నెల 25 నుంచి బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి సేకరిస్తారని తెలిపారు. ప్రతి ఓటరు ఇంటిని కనీసం ఒక్కసారి, అవసరమైతే మూడు సార్ల వరకు సందర్శించి వివరాలు సేకరిస్తారని చెప్పారు. డేటా మ్యాపింగ్‌లో అశ్వారావుపేట నియోజకవర్గం 91.58 శాతంతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని వెల్లడించారు. జూలై 24లోపు ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ పూర్తవుతుందని, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని పేర్కొన్నారు. ఓటర్లు తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో ఈసీఐ ఓటర్స్ పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చని, ఆధార్ నంబర్ ఇవ్వడం పూర్తిగా ఐచ్ఛికమని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న వారు ఫారం-6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియ, ఫారాల నింపే విధానంపై ట్రైనింగ్ మాస్టర్లు ఉపేందర్ రెడ్డి, శంకర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ సయ్యద్ హుస్సేన్, బీఎల్‌వో సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు పాల్గొన్నారు.



## కేటీఆర్ విమర్శలు నిరాధారం : కాంగ్రెస్ నాయకులు

**పొంగులేటిపై రాజకీయ దురుద్దేశంతోనే ఆరోపణలు**

**అశ్వారావుపేట, జూన్ 18,(ప్రజా తీర్పు )**

అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు తుమ్మ రాంబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ప్రతిపక్షాలు ఇలాంటి విమర్శలు చేస్తున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పనిచేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ప్రజల నుంచి దూరం చేయడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని పొందిన నాయకులపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఇటువంటి రాజకీయ విమర్శలను కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలిపారు. సమావేశంలో లక్ష్మీనారాయణతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా గ్రామీణ రోడ్లకు యూనిక్ కోడింగ్

**గ్రామాల్లో అంతర్గత రోడ్ల డిజిటల్ మ్యాపింగ్**

దేశవ్యాప్తంగా గ్రామాల్లోని ప్రతి రహదారికి ఒక ప్రత్యేక కోడ్, డిజిటల్ గుర్తింపు, ప్రామాణిక వర్గీకరణను కేటాయించే వ్యవస్థను కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖ ప్రతిపాదించింది. గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ వ్యవస్థను ప్రతిపాదించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని అంతర్గత గ్రామ రహదారులకు నామకరణం, కోడింగ్, డిజిటల్ మ్యాపింగ్ కోసం కోడింగ్ వ్యవస్థను రూపొందించినట్లు వర్గాలు పేర్కొన్నాయి.



## ఆంధ్ర-కేరళ గంజాయి స్మగ్లింగ్‌కు అన్నపురెడ్డిపల్లి పోలీసుల చెక్

- రూ.44.29 లక్షల విలువైన 88.590 కేజీల నిషేధిత గంజాయి స్వాధీనం
- ఇద్దరు నిందితులు అరెస్ట్ -- కారు, సెల్‌ఫోన్ సీజ్

**అశ్వారావుపేట ఆర్ సి , జూన్ 18,(ప్రజా తీర్పు )**

అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండల.పోలీసుల అప్రమత్తతతో భారీ గంజాయి అక్రమ రవాణా యత్నం భగ్నమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒడిశా సరిహద్దు ప్రాంతం నుంచి కేరళ రాష్ట్రానికి కారులో తరలిస్తున్న సుమారు 88.590 కిలోల నిషేధిత గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.44,29,500 ఉంటుందని అధికారులు తెలిపారు. వాహనాల తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా వెళ్తున్న కారును పోలీసులు తనిఖీ చేయగా, అందులో భారీ మొత్తంలో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే కారును స్వాధీనం చేసుకుని, అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఎల్. ఆదినారాయణ మాట్లాడుతూ, గంజాయితో పాటు రవాణాకు ఉపయోగించిన కారు, ఒక సెల్‌ఫోన్‌ను కూడా సీజ్ చేసినట్లు వెల్లడించారు. నిందితులపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.అక్రమ మాదక ద్రవ్యాల రవాణాపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్, స్థానిక ఎస్సై, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వర్చువల్ కార్యక్రమం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు

**నర్సంపేట, జూన్ 18, (ప్రజా తీర్పు ప్రతినిధి)**

గుర్రంగూడలోవనమాహోత్సవ కార్యక్రమ పాల్గొన్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ కార్యక్రమం ద్వారా నర్సంపేట లోని పాకాల లో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బలరాం నాయక్,నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి గారు, మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సీపీ సంప్రీత్ సింగ్, జిల్లా ఫారెస్ట్ అధికారి నిఖిల,డీసీపీ అంకిత్ కుమార్,అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. సంధ్యారాణి,అదనపు కలెక్టర్ లోకల్బాడీవైవిగణేష్,ఆర్డీవోఉమారాణి,జడ్పి సీఈఓ రాంరెడ్డి,ఎమ్మార్వో శ్రీనివాస్ సంబంధిత ఫారెస్ట్అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 18(ప్రజాతీర్పు ):**

ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం రాత్రి, పట్టణంలోని రామ్ నగర్ బాలికల ఆశ్రమం వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, పాఠశాలలో మొత్తం విద్యార్థులు, నేటి వరకు హాజరైన విద్యార్థులు, వారికి కల్పిస్తున్న వసతులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం అన్ని పూటలా నాణ్యమైన భోజనం అందించాలన్నారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలను అడిగి వారి సామర్థ్యాలను పరీక్షించారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదవాలన్నారు. సబ్జెక్టుల్లో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

## కోరుట్ల నియోజకవర్గానికి రూ.4.47 కోట్ల అభివృద్ధి నిధులు

**కోరుట్ల జూన్ 18 (ప్రజాతీర్పు)**



కోరుట్ల నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం రూ.4 కోట్ల 47 లక్షల నిధులు మంజూరైనట్లు కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం, మురుగు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడం లక్ష్యంగా ఈ నిధులను మంజూరు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనుల కోసం సంబంధిత శాఖల అధికారులతో నిరంతరం సమన్వయం చేసి నిధుల మంజూరుకు కృషి చేసినట్లు తెలిపారు.మంజూరైన నిధులతో నియోజకవర్గంలోని పలు గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ పనులు పూర్తయితే ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి రావడంతో పాటు పారిశుధ్య పరిస్థితులు కూడా మెరుగుపడనున్నాయని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, "కోరుట్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నాం. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం" అని అన్నారు.

# ఎంపికైన విద్యార్థులకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేసిన ఎమ్మెల్యే సంజయ్

**కోరుట్ల జూన్ 18 (ప్రజాతీర్పు)**



కోరుట్ల పట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాలలో బజాజ్ ఫైనాన్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులకు అపాయింట్‌మెంట్ లెటర్లను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ గురువారం అందజేశారు.విద్యార్థుల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాలకు సంబంధించిన అంశాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం,ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ అందించడం ద్వారా వారి ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. శిక్షణ అనంతరం బజాజ్ ఫైనాన్స్‌లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అపాయింట్‌మెంట్ లెటర్లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువత విద్యతో పాటు ఉద్యోగ నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని, ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు తమ కెరీర్‌లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు, బిల్లుల్లేని విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు

### ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు...


**చిగురుమామిడి జూన్ 18 (ప్రజాతీర్పు)**

ఈ వర్షా కాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందేల మండల కేంద్రంలోని ఆగ్రోస్‌తో పాటు ప్రైవేట్ విత్తన దుకాణాల్లో అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.వ్యవసాయ కమిషనర్,జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు తిమ్మాపూరు సీఐ రమేష్,మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్‌రెడ్డి,ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్‌లు తనిఖీలు నిర్వహించారు.ఎరువులు పురుగు మందుల దుకాణాల్లో ఉన్న ఎరువులు,విత్తనాల నిల్వలు,ధరల పట్టికలు,స్టాక్ రిజిస్టర్లు,ఇతర రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ రమేష్,ఏఓ పున్నం చందర్‌రెడ్డి మాట్లాడుతూ లాభాపేక్షతో రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే సహించబోమని హెచ్చరించారు.ప్రతి దుకాణదారుడు స్టాక్ రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించడంతో పాటు నిల్వల వివరాలను రైతులకు కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు.విత్తన ప్యాకెట్లు,ఎరువుల బస్తాల విక్రయాలకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని,బిల్లుల్లేని విక్రయాలు జరిపితే దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.యూరియా,డీఏపీ,కాంప్లెక్స్ ఎరువులను ఇతర అవసరాలకు అక్రమంగా మళ్లించడం,కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రమేష్,ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ హెచ్చరించారు.వానకాలం సాగు సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏఓ పున్నం చందర్‌రెడ్డి తెలిపారు.మండలానికి అవసరమైన యూరియా,డీఏపీతో పాటు ఇతర ఎరువులు,విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు.రైతులు గుర్తింపు పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేసి,రసీదులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ,పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ వడ్డీ రేటు 8.25 శాతం

### మూడో ఏడాదీ యథాతథం

### నెలాఖరులోగా ఖాతాల్లో వడ్డీ




కేంద్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) డిపాజిట్లపై 8.25% వడ్డీ రేటును ఆమోదించింది. ఈ నెలాఖరులోగా 7 కోట్లకు పైగా చందాదారుల ఖాతాల్లో వడ్డీ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు వర్గాలు తెలిపాయి. ఆర్థిక మంత్రిత్వశాఖ నుంచి ఆమోదం అందుకున్న తర్వాత వడ్డీ మొత్తాన్ని ఈపీఎఫ్ కార్యాలయం ప్రారంభిస్తుందని వారు చెప్పారు. ఈపీఎఫ్‌వో అత్యున్నత నిర్ణయాధికార సంస్థ సెంట్రోల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్(సీబీటీ) సిఫార్సు చేసిన 8.25% వడ్డీ రేటుకు మంత్రిత్వశాఖ ఇప్పుడు ఆమోదం మాత్రమే తెలిపింది.


**వరుసగా మూడోసారి..**

ఈ ఏడాది మార్చి 2న కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవీయ అధ్యక్షతన జరిగిన సీబీటీ సమావేశం 2025-26 సంవత్సరానికి 8.25% వడ్డీ రేటును కొనసాగించాలని నిర్ణయించింది. ఈపీఎఫ్ వడ్డీ రేటు మారకుండా కొనసాగడం ఇది వరుసగా మూడవ సంవత్సరం. ఈపీఎఫ్‌వో అభివృద్ధి చేసిన కొత్త డిజిటల్ వ్యవస్థలో సంబంధిత ప్రక్రియ ప్రారంభమైన వెంటనే చందాదారుల ఖాతాల్లో వడ్డీ జమ అవుతుంది.

## బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జీగా బోయిని బాబు నియామకం...

### విద్యార్థి దశ నుండే పూలే అంబేద్కర్ ఆశయాల సాధనకు పోరాటాలు...

**చిగురుమామిడి జూన్ 18 (ప్రజాతీర్పు )**



బహుజన సమాజ్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీగా పార్టీలో పూలే అంబేద్కర్ స్ఫూర్తితో నిబద్ధతతో విద్యార్థి దశ నుంచే బహుజన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ,మైనారిటీ ప్రజల హక్కుల కోసం సుదీర్ఘంగా పోరాటం చేస్తున్న బోయిని బాబు,దొడ్డే శ్రీనివాస్ లను రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ప్రకటించారు.ఈ నెల 15వ తేదీన హైదరాబాద్ లోని బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కరీంనగర్ ఆదిలాబాద్ జోన్ పరిధిలో ఇంచార్జీలను నియమించారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీగా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని బాబును రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ నియమించారు.మహాత్మజ్యోతి రావు పూలే,బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని బోయిని బాబు బహుజన సమాజ్ పార్టీలో తన విద్యార్థి దశలోనే చేరి పూలే అంబేద్కర్ ఆశయాల సాధనకు పోరాటాలు ఉద్యమాలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమ సమయంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ లో నాయకత్వం వహించి సకల జనుల సమ్మెలో పాల్గొని హుస్నాబాద్ సుందరగిరి చౌరస్తాల్లో విద్యార్థులతో కలిసి వంటావార్పులు రాస్తారోకోలు చేసి నేటికి బహుజన సమాజ్ పార్టీలో హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి క్రియాశీల నాయకుడిగా బహుజనుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నాడు.ఈ సందర్భంగా బోయిని బాబు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ వంటి మహనీయుల పోరాట స్ఫూర్తితో సామాజిక సాంఘిక సమానత్వం,కుల వివక్ష వంటి వాటిని ఎదురిస్తూ బలహీన వర్గాల ప్రజల భారత రాజ్యాంగ హక్కుల కోసం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తూ హక్కులు సాధించుకుంటామన్నారు.

## నిరాధార ఆరోపణలు చేయడం సరికాదు

### ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు అందే పరశురాములు

**చిగురుమామిడి, జూన్ 18 (ప్రజాతీర్పు)**



మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షులు అందే పరశురాములు అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా ప్రతినిధులపై విమర్శలు చేసే సమయంలో వాస్తవాలు, ఆధారాలు ఉండాలని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేయడం వల్ల ప్రజల్లో గందరగోళం ఏర్పడుతుందని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, ఆయనపై అసత్య ప్రచారం చేయడం సరికాదని స్పష్టం చేశారు. రాజకీయ నాయకులు హుందాగా వ్యవహరించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. నిజాలు, ఆధారాల ఆధారంగానే విమర్శలు చేయాలని, వ్యక్తిగత దూషణలు, నిరాధార ఆరోపణలకు రాజకీయాల్లో స్థానం లేదని అందే పరశురాములు పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించే స్థాయిలో ఉన్నారని, అసత్య ప్రచారాలను నమ్మరని ఆయన అన్నారు.

# ఉద్యమకారులకు సరైన గుర్తింపు ఇవ్వాలి

**చిగురు మామిడి జూన్ 18 ప్రజాతీర్పు**

ఉద్యమకారులకు సరైన గుర్తింపు ఇవ్వాలని,చిగురుమామిడి మండలంలో మలి దశ తెలంగాణ ఉద్యమకారులను పారదర్శకంగా గుర్తించడం జరుగుతుందని ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఉద్యమం చేసిన వారిని గుర్తించడం జరుగుతుందని జేఏసీ చైర్మన్ సింగిరెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జేఏసీ చైర్మన్ స్వగృహంలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు అనే అంశంపై ఉద్యమకారుల సమక్షంలో చర్చలు జరిపి అసలైన ఉద్యమకారులను గుర్తించే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన పన్యాల భూపతిరెడ్డి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎంతో కష్టనష్టాలకు వోర్చి తెలంగాణ ఉద్యమంలో పాల్గొ న్న ఉద్యమకారులను సరైన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు మండలంలో తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా పాల్గొన్న నాయకులకు సరైన గ గుర్తింపును ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో



ఉద్యమ నాయకులు చీకోటి రమణయ్య కానుగంటి భూమ్ రెడ్డి రామోజీ కృష్ణమాచారి, రాజేశ్వర్ రెడ్డి సర్వర్ పాష, పత్తేం రమేష్, మామిడి అంజయ్య, గూడెం లక్ష్మి,, పన్యాల భూపతిరెడ్డి, పన్యాల నాగిరెడ్డి, మాధవరెడ్డి,హనుమాండ్ల సత్యనారాయణ, కనుకయ్య, తాళ్లపల్లి సంపత్, నీలికొండ దశరథం, తదితరులు పాల్గొన్నారు.

# కేన్ డబుల్.. క్రొయేషియాపై ఇంగ్లండ్ ఘన విజయం

కేన్ డబుల్.. క్రొయేషియాపై ఇంగ్లండ్ ఘన విజయం ఫిఫా ప్రపంచకప్‌లో టైటిల్ ఫేవరేట్లలో ఒకటైన ఇంగ్లండ్‌కు అదిరిపోయే శుభారంభం దక్కింది. డల్లాస్ స్టేడియం వేదికగా గురువారం జరిగిన గ్రూపు-ఎల్ పోరులో ఇంగ్లండ్ 4-2 తేడాతో క్రొయేషియాపై అద్భుత విజయం సాధించింది. కిక్కిరిసిన అభిమానుల మధ్య జరిగిన పోరు ఆద్యంతం ఆసక్తి కల్గించింది. సరిగ్గా ఎనిమిదేండ్ల క్రితం కీలకమైన సెమీఫైనల్లో తమకు ఎదురైన ఓటమికి ఇంగ్లండ్ కసితీరా ప్రతీకారం తీర్చుకుంది.

ఫిఫా ప్రపంచకప్



అర్లింగ్టన్ : ఫిఫా ప్రపంచకప్‌లో టైటిల్ ఫేవరేట్లలో ఒకటైన ఇంగ్లండ్‌కు అదిరిపోయే శుభారంభం దక్కింది. డల్లాస్ స్టేడియం వేదికగా గురువారం జరిగిన గ్రూపు-ఎల్ పోరులో ఇంగ్లండ్ 4-2 తేడాతో క్రొయేషియాపై అద్భుత విజయం సాధించింది. కిక్కిరిసిన అభిమానుల మధ్య జరిగిన పోరు ఆద్యంతం ఆసక్తి కల్గించింది. సరిగ్గా ఎనిమిదేండ్ల క్రితం కీలకమైన సెమీఫైనల్లో తమకు ఎదురైన ఓటమికి ఇంగ్లండ్ కసితీరా ప్రతీకారం తీర్చుకుంది. ఇంగ్లండ్ తరఫున హ్యారీ కేన్(12ని, 42ని) డబుల్ గోల్స్‌తో అదరగొట్టగా, జూడ్ బెల్లింగ్‌హామ్(47ని), మార్కస్ రాష్‌ఫోర్డ్(85ని) ఒక్కో గోల్ చేశారు. మరోవైపు తామేం తక్కువ కాదన్నట్లు మార్టిన్ బతురినా(36ని), పీటర్ ముసా(45+5ని)..క్రొయేషియాకు గోల్స్ అందజేశారు. ఈ విజయంతో మూడు పాయింట్లు ఖాతాలో వేసుకున్న ఇంగ్లండ్ గ్రూపులో అగ్రస్థానంలోకి దూసుకురాగా, క్రొయేషియా(0) నాలుగో స్థానంలో కొనసాగుతున్నది.

## కేన్ డబుల్ ధమాకా

సుదీర్ఘ కాలంగా ఊరిస్తూ వస్తున్న ఫిఫా ప్రపంచకప్ టోర్నీని ఈసారి ఎలాగైనా ఒడిసిపట్టుకోవాలన్న పట్టుదలతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ తమ కసిని క్రొయేషియాతో తొలి మ్యాచ్‌లోనే చేతల్లో చూపెట్టింది. జర్మనీకి చెందిన థామస్ టుచెల్ శిక్షణలో రాటుదేలిన ఇంగ్లండ్ కొత్తగా కనిపించింది. తమ శైలికి భిన్నంగా ఆది నుంచే అటాకింగ్ కనబరుస్తూ ప్రత్యర్థి క్రొయేషియాను ఉక్కిరిబిక్కిరి చేసింది. మ్యాచ్ 12వ నిమిషంలో క్రొయేషియా స్టార్ స్ట్రైకర్ లూకా మోడ్రిచ్..ఇంగ్లండ్ డిఫెండర్ నోని మదుకెను..పెనాల్టీ ఏరియాలో పడేయడంతో దక్కిన పెనాల్టీ స్పాట్‌ను హ్యారీ కేన్ గోల్‌గా మలువడంతో ఇంగ్లండ్ 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. కానీ క్రొయేషియా వెంటనే పుంజుకుని పోటీలోకి వచ్చింది. 36వ నిమిషంలో బంతిని అందుకున్న మార్టిన్..ఇంగ్లండ్ గోల్‌కీపర్ జోర్డన్ పిక్‌ఫోర్డ్ తప్పిదాన్ని అనుకూలంగా మలుచుకుంటూ గోల్ కొట్టడంతో స్కోరు 1-1తో సమమైంది. క్రొయేషియాను అడ్డుకునేందుకు దూకుడును ఎంచుకున్న ఇంగ్లండ్ అనుకున్న ఫలితాన్ని సాధించింది. ఆరు నిమిషాల వ్యవధిలో కార్నర్ నుంచి డెక్లాన్ రైస్ కొట్టిన బంతిని కేన్ సూపర్ హెడర్‌తో గోల్ చేయడంతో ఇంగ్లండ్ 2-1లోకి వెళ్లింది. ఆధిక్యంతో కీలకమైన ద్వితీయార్ధంలోకి వెళ్దామనుకున్న ఇంగ్లండ్‌కు క్రొయేషియా ఝలక్



ఇచ్చింది. ప్రథమార్ధం ఇంజ్యూరీ టైమ్‌లో ఇవాన్ పెర్సిచ్ ఇచ్చిన పాస్‌ను పీటర్ గోల్ చేయడంతో స్కోర్లు 2-2తో సమమయ్యాయి. ఇక లాభం లేదనుకున్న ఇంగ్లండ్ తమ దాడులకు మరింత పదును పెట్టింది. ద్వితీయార్ధం మొదలైన రెండో నిమిషానికే ఎలియట్ అండర్సన్ అందించిన పాస్‌ను చాకచక్యంగా అందిపుచ్చుకున్న బెల్లింగ్‌హామ్ గోల్ చేయడంతో ఇంగ్లండ్ 3-2లోకి దూసుకెళ్లింది. స్కోరు సమం చేసేందుకు క్రొయేషియా ఎన్ని రకాలుగా ప్రయత్నించినా లాభం లేకపోయింది. ఇంగ్లండ్ డిఫెన్స్‌ను ఛేదించడంలో క్రొయేషియా విఫలమైంది. ఓవైపు తమదైన రీతిలో అటాకింగ్ కొనసాగించిన ఇంగ్లండ్..మరికొద్ది నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా..బుకాయో సాకా పాస్‌ను రాష్‌ఫోర్డ్ సూపర్ గోల్‌గా మలువడంతో ఇంగ్లండ్‌కు 4-2తో విజయం ఖరారైంది.

## పోర్చుగల్‌కు కాంగో ఝలక్

ప్రపంచకప్‌లో సంచలనాల పర్వం కొనసాగుతున్నది. మెగాటోర్నీలో టైటిల్ ఫేవరేట్లలో ఒకటిగా భావిస్తున్న పోర్చుగల్‌కు అనామక డీఆర్(డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్) కాంగో దిమ్మతిరిగే ఝలక్ ఇచ్చింది. ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన గ్రూపు-కే పోరు 1-1తో డ్రాగా ముగిసింది. జావో నివెస్(6ని) పోర్చుగల్‌కు ఏకైక గోల్ అందించగా, యువానో విస్సా(45+5ని) కాంగో తరఫున కొత్త చరిత్ర లిఖించాడు. మ్యాచ్ మొదలైన ఆరో నిమిషంలోనే నివెస్ గోల్‌తో పోర్చుగల్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ప్రథమార్ధం ఇంజ్యూరీ టైమ్‌లో విస్సా కండ్లుచెదిరే రీతిలో కొట్టిన హెడర్ గోల్‌తో కాంగో ఫిఫా ప్రపంచకప్‌లో తొలిసారి స్కోరు నమోదు చేసింది. 52 ఏండ్ల తర్వాత తిరిగి మెగాటోర్నీకి అర్హత సాధించిన ఈ ఆఫ్రికన్ పసికూన తమ తొలి పోరులోనే పోర్చుగల్‌కు చుక్కలు చూపెట్టింది. ఓవైపు పోర్చుగల్ స్టార్ స్ట్రైకర్ క్రిస్టియానో రొనాల్డో చేసిన గోల్ ప్రయత్నాలు నెరవేరలేకపోవడంతో ఆ దేశ అభిమానులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. కెరీర్‌లో ఆరో ప్రపంచకప్ ఆడుతున్న 41 ఏండ్ల రొనాల్డో ఈసారైనా..తన కలను సాకారం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్నాడు. మరోవైపు అసలు ఎలాంటి అంచనాలు లేకుండా బరిలోకి దిగిన డీఆర్ కాంగో..తమ తొలి మ్యాచ్‌లోనే ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. మిగతా మ్యాచ్‌ల్లో కొలంబియా 3-1తో ఉజ్బెకిస్థాన్‌పై ఘన విజయం సాధించింది. డానియెల్ మునోజ్ (40ని), లూయిస్ డియాజ్ (65ని), జెమింటన్ కాంపెజ్ (90+9ని) కొలంబియా తరఫున గోల్స్ చేశారు. పనామాతో జరిగిన మ్యాచ్‌లో ఘనా 1-0తో గెలిచి ముందంజ వేసింది.



# మార్చి మొదట్లోనే ఐపీఎల్!

వచ్చే ఐపీఎల్ సీజన్ షెడ్యూల్‌లో మార్పులు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత సీజన్ల అనుభవాలను దృష్టిలో పెట్టుకుంటూ బీసీసీఐ లీగ్‌ను త్వరగా ప్రారంభించేందుకు ప్రణాళికలు రచిస్తున్నది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వ్యాఖ్యలు దీనికి మరింత బలాన్ని చేకూర్చాయి. మే నెలలో దేశంలో వేడి వాతావరణ పరిస్థితుల్లో ప్లేయర్లను అవస్థను దృష్టిలో పెట్టుకుని మార్చి నెలాఖరులో గాకుండా 10 లేదా 15వ తేదీ నుంచి లీగ్ మొదలుపెట్టేందుకు ఆలోచిస్తున్నట్లు సైకియా పేర్కొన్నారు. మరోవైపు శ్రీలంక 'ఏ' జట్టు ప్లేయర్లతో గొడవకు దిగిన యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని సైకియా స్పష్టం చేశారు. ప్లేయర్లు ఎవరైనా వివాదాలకు పోకుండా ఆటపై దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నాడు. మెరుగైన ప్రదర్శనతో ట్రోఫీ గెలువాలనే లక్ష్యంపై జట్టు దృష్టి పెట్టాలని సూచించారు.




# కార్ల్‌సన్‌కు అర్జున్ షాక్
## ఫిడే వరల్డ్ టీమ్ చాంపియన్‌షిప్

ప్రపంచ నంబర్‌వన్ ప్లేయర్ మాగ్నస్ కార్ల్‌సన్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇటీవల నార్వే చెస్ చాంపియన్‌షిప్‌లో భారత యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద చేతిలో ఓటమిపాలైన కార్ల్‌సన్‌కు ఈసారి మరో యువ జీఎం ఇరిగేసి అర్జున్ నుంచి దిమ్మతిరిగే షాక్ ఎదురైంది. ప్రతిష్టాత్మక ఫిడే ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ టీమ్‌చాంపియన్‌షిప్‌లో భాగంగా గురువారం జరిగిన ఆరో రౌండ్ పోరులో తెలంగాణకు చెందిన అర్జున్..కార్ల్‌సన్‌పై చిరస్మరణీయ విజయం సాధించాడు. టీమ్ ఎమ్‌జీడీ1 తరఫున బరిలోకి దిగిన అర్జున్..30 ఎత్తుల్లోనే కార్ల్‌సన్‌ను చిత్తుచేశాడు. నల్లపావులతో గేమ్ ఆడిన అర్జున్..ఈ నార్వే స్టార్ ప్లేయర్‌కు దీటైన పోటీనిస్తూ ముందుకు సాగాడు. టీమ్ ఎమ్‌జీడీ1 13 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతుండగా, డ్రాగన్ చిల్లింగ్(14) అగ్రస్థానంలో ఉంది.



# హీరోయిన్ శ్రీదేవి ఇంట్లో శుభకార్యం..
## తరలివచ్చిన కుటుంబ సభ్యులు..

హీరోయిన్ శ్రీదేవి విజయ్ కుమార్ ఇంట్లో తాజాగా శుభకార్యం జరిగింది. ఆమె అక్క కూతురి సీమంతం రీసెంట్‌గా గ్రాండ్ గా జరిగింది. ఈ వేడుకకు కుటుంబ సభ్యులంతా హాజరయ్యారు. ప్రస్తుతం ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట బాగా వైరలవుతున్నాయి. హీరోయిన్ శ్రీదేవి విజయ్ కుమార్ గురించి తెలుగు ఆడియెన్స్ కు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. స్టార్ యాక్టర్స్ మంజుల, విజయ్ కుమార్ ల ముద్దుల కూతురైన ఆమె ప్రభాస్ పరిచయమైన ఈశ్వర్ సినిమాతోనే తెలుగు ఆడియెన్స్ ను పలకరించింది. దీని తర్వాత పలు తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది శ్రీదేవి. తన అందం, అభినయంతో దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. నిన్నే ఇష్టపడ్డాను, నిరీక్షణ, ఆది లక్ష్మి, పెళ్లి కాని ప్రసాద్, మంజీర, సెల్ ఫోన్, వీర తదితర సినిమాల్లో హీరోయిన్ గా, సహాయక నటిగా చేసింది శ్రీదేవి విజయ్ కుమార్. మధ్యలో పెళ్లి, పిల్లల కారణంగా సినిమాలకు బ్రేక్ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ గతేడాది నారా రోహిత్ సుందరకాండ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ ఏడాది నాగశౌర్య హీరోగా నటించిన బ్యాడ్ బాయ్ కార్తీక్ మూవీలోనూ ఓ కీలక పాత్ర పోషించింది శ్రీదేవి. కాగా రీసెంట్ గా శ్రీదేవి ఇంట్లో శుభాకార్యం జరిగింది. ఆమె అక్క కూతురు త్వరలోనే తల్లి కానుంది. దీంతో ఆమెకు గ్రాండ్ గా సీమంతం నిర్వహించారు. ఈ వేడుకలో శ్రీదేవి కుటుంబ సభ్యులందరూ సందడి చేశారు. శ్రీదేవి తండ్రి విజయ్ కుమార్, అలాగే ఆమె అక్క ప్రీతా విజయ్ కుమార్ లు ఈ వేడుకలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. ప్రస్తుతం ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.






# వినోదాల పండుగకు శ్రీకారం

అగ్ర కథానాయకులు వెంకటేష్-కల్యాణ్‌రామ్ నటిస్తున్న భారీ మల్టీస్టారర్ గురువారం హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో షైన్‌స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కీర్తి సురేష్, కృతిశెట్టి కథానాయికలు. నాయకానాయికలపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ క్లాప్‌నివ్వగా, సురేష్‌బాబు కెమెరా స్విచ్చాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. దర్శకుడు అనిల్ రావిపూడి శైలిలో ఆద్యంతం హాస్యభరితంగా సాగే చిత్రమిదని, సంక్రాంతి బరిలో వినోదాల పండగలా ప్రేక్షకుల్ని అలరిస్తుందని, త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సమీర్ రెడ్డి, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, సమర్పణ: సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్, అర్చన, నిర్మాత: సాహు గారపాటి, రచన-దర్శకత్వం: అనిల్ రావిపూడి.

# 'కల్కి-2'లో కీలక పాత్ర?



'కల్కి 2' షూటింగ్ భాగ్యనగరంలో గప్‌చుప్‌గా జరిగిపోతున్నది. ప్రభాస్ లేని సన్నివేశాలను దర్శకుడు నాగ్‌అశ్విన్ తెరకెక్కిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. అలియాభట్ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారట. ప్రస్తుతం ఆమెకు చెందిన సన్నివేశాలనే నాగ్‌అశ్విన్ చిత్రీకరిస్తున్నట్టు తెలిసింది. 'కల్కి 2898ఏడీ'లో దీపికా పదుకోన్ పోషించిన 'సుమతి' పాత్రనే 'కల్కి2'లో అలియా పోషిస్తున్నదనే గాసిప్పులు సోషల్ మీడియాలో జోరందుకున్నాయి. అయితే.. తాజాగా అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం.. అలియా పోషిస్తున్నది 'సుమతి' పాత్ర కాదంట.




Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020